teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 207 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 24 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## డిసెంబర్ 7 నుంచి జరగనున్న సీఎం కప్ క్రీడా పోటీలు

క్రీడా ప్రతిభను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా సీఎం కప్

నాలుగు దశల్లో నిర్వహించే పోటీల షెడ్యూల్ ఇటీవలే విడుదల

.. వివరాలు 2లో






## ముమ్మరంగా కొనసాగుతోన్న కులగణన సర్వే

### ఇంటింటి సర్వేలో 1,16,93,698 నివాసాల గుర్తింపు

1,05,03,257 నివాసాల్లో సర్వే పూర్తి

కంప్యూటరీకరణ అయిన 2,61,384 నివాసాల వివరాలు

వివరాల కంప్యూటరీకరణకై కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా వాడ వాడనా రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్న ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని అనగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే వివరాల కంప్యూటరీకరణ ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. పలు జిల్లాల్లో సర్వే

మిగతా 2 లో



## ఒరిజినల్ ఎస్ఎస్సీ మెమో కాల్చేసింది నిజమే...?

పోలీసుల ముందు ఒప్పుకున్న కాల్చేసిన వ్యక్తి

పోలీసులు చేయాల్సిన పని బాధితుడే చేశాడు..!

నాలుగు నెలల కాలంలో పోలీసులు చేసిందేంటి..?

నాకు న్యాయం చేయండంటూ బాధితుది మొర

హన్మకొండ జిల్లాలోని ఓ ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం అందులో టీచర్ గా పనిచేసిన వ్యక్తి పదవ తరగతి ఒరిజినల్ మెమో కనిపించకుండా చేయడం అట్టి టీచర్ ను తీవ్ర మానసిక భయాందోళనకు గురిచేసింది. పాఠశాల పరిధి పోలీస్టేషన్ లో సదరు బాధితుడు తన ఒరిజినల్ మెమో ఇవ్వడం లేదని.. ప్రభుత్వ ఉద్యోగ ప్రక్రియలో అది అత్యవసరం అని.. మెమోని కాల్చి వేసినట్టుగా అనుమానం ఉందని న్యాయం చేయమని కోరుతూ జులై 23న 2024 పిర్యాదు చేయగా నేటికీ సుమారు నాలుగు నెలలు అవుతున్నా.. పాఠశాలకు ప్రయాణం పావుగంటే పట్టేదిగా (పోలీస్ స్టేషన్ కి సమీపంలో) ఉన్న పిర్యాదుకు సరైన సమాధానం లేదు, అంతే కాక జులై 23న పిర్యాదు చేయగా అదే నెల 29న క్లోజ్ చేసినట్టుగా బాధితుని మొబైల్ కి మెసేజ్ రావడం జరిగింది. ఈ సందర్బంలో ఇట్టి పిర్యాదు విచారణ, వివరణ తెలుపకపోవడం, మెమో జాడ తెలవకపోవడం, పాఠశాల యాజమాన్యం స్పందించకపోవడం ఎన్నో అనుమానాలకు దారితీసాయి. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ నుండి అలాంటి అనుభవం ఎదుర్కొన్న బాధితుడు న్యాయం చేయడం లేదని జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ అఫ్ పోలీస్ కార్యాలయాల నుండి బాధితుడి పిర్యాదులు సంబంధిత ఏసీపీ కార్యాలయానికి చేరినప్పటికి విచారణ పేరుతో పిర్యాదులు ఆలస్యం చేసినట్లు, సాధారణ మనిషికి న్యాయం జరగదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నట్లు, పోలీసులు డబ్బున్నోళ్ళకే తప్పునైనా ఒప్పు చేయగలరా..? అనే విధంగా సందేహాలు కలుగుతున్నట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేయడం.. న్యాయం సామాన్యుడికి దక్కదేమో అనే ప్రశ్నలకు దారి తీస్తున్నాయి.

హనుమకొండ జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లాలో దారుణం. ఓ ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం అందులో టీచర్ గా పనిచేసిన వ్యక్తి యొక్క ఒరిజినల్ పదవ తరగతి మెమోను కాల్చి వేశారన్న ఘటన కలకలం సృష్టిస్తున్నది. వివరాల్లోకి వెళ్తే హనుమకొండ జిల్లా ఊరుగొండ గ్రామ సమీపంలోనీ కేఎస్ఆర్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ స్కూల్ లో బుద్దె జయకృష్ణ అను వ్యక్తి తెలుగు టీచర్ గా పనిచేస్తున్న సందర్భంలో డీఎస్సి నోటిఫికేషన్ రాగా

మిగతా 2 లో


టెన్త్ మెమోను కాల్చేసిన పాఠశాల యాజమాన్యం..?

విద్యా వ్యవస్థకే మాయని మచ్చ..!

మిగతా 2 లో

తీన్మార్ www.teenmaarepaper.com 11 Aug 2024 - Page 1



## నగర ప్రజల తాగునీటి కష్టాలకు చెక్

ఆ దిశగా ప్రణాళికలు రచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ముఖ్యమంత్రితో జలమండలి, ఇరిగేషన్ అధికారుల సమావేశం



.. వివరాలు 2లో



## వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా

సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ శాఖ పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయం వేదికగా సమీక్షా

మిగతా 2 లో

## మహారాష్ట్రలో 5 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీ

ప్రజలు నమ్మలేదు అని స్పష్టం అయ్యింది

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): మహారాష్ట్రలో 5 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీ ప్రజలు నమ్మలేదు అని స్పష్టం అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆయన ట్విట్టర్ వేదికగా తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించి గుణపాఠం చెప్పారని, తెలంగాణలో మహిళలకు ₹ 2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయకుండా మహారాష్ట్ర లో ₹3,000 ఇస్తామనడం, రైతు భరోసా ఎగ్గొట్టడం, ఆసారా ధోఖ, రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటివి మహారాష్ట్రలో

మిగతా 2 లో




## కేటీఆర్‌పై కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు

నిరాధారమైన ఆరోపణల కారణంగా కోర్టుకెక్కిన సృజన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. కేటీఆర్‌పై వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్ ఫైల్ చేశారు. అమృత్ టెండర్లపై నిరాధారమైన

మిగతా 2 లో



## దేశ పౌరుల జీవితాల్లో సానుకూల మార్పు కంకణం

కేంద్ర మంత్రి అమిత్ షా

న్యూ ఢిల్లీ, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): సహకార రంగం ద్వారా కోట్లాది మంది రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 91వ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ, సహకార ఉద్యమం ద్వారా దేశ పౌరుల జీవితాల్లో సానుకూల మార్పు

మిగతా 2 లో

## ప్రభుత్వ ఉద్యోగార్థుల్లో ఆందోళన

ఒకే సమయానికి రెండు రకాల పరీక్షలు.. ఒక పరీక్ష వాయిదా వేయాలని కోరుతున్న అభ్యర్థులు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహిస్తున్న అర్హత పరీక్షలు అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కాగా తెలంగాణ రాష్టంలో గ్రూప్-2 పరీక్షలను టీజీపీఎస్సీ డిసెంబర్ 15, 16వ తేదీల్లో నిర్వహిస్తున్న విషయం

మిగతా 2 లో




## మున్సిపాలిటీల్లోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలకు చర్యలు

వార్డుకో ఆఫీసర్‌ను నియమించాలని ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్ రీజియన్‌కు 958, వరంగల్ రీజియన్‌కు 871 మంది అలాట్

హైదరాబాద్, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, అర్హులకు ప్రభుత్వ పథకాలు వేగంగా చేరేలా పురపాలక,

మిగతా 2 లో



## అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరారు

డిసెంబర్ 8 నుంచి 16 వరకు నియామక ర్యాలీలు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరారయ్యాయి. డిసెంబర్ 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఈ నియామక ర్యాలీలు నిర్వహించనున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ఈ ర్యాలీలు జరగనున్నాయి. ఈ నియామకాల్లో భాగంగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్,అ గ్నివీర్ క్లర్క్/ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ కేటగిరీల్లో భర్తీలు చేయనున్నారు. తెలంగా, ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరి (కరైకల్-యానాం) మహిళా మిలటరీ పోలీస్ అభ్యర్థులు 2024 ఫిబ్రవరి 12వ తేదీ నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం అవసరమైన అన్ని డాక్యుమెంట్లను

మిగతా 2 లో

## విడుదలైన 2వ దశ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లిస్ట్

26 నియోజకవర్గాలకు మంజూరు చేస్తూ ఉత్తర్వులు



హైదరాబాద్, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో ముఖ్య ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 2వ దశ లిస్టును విడుదల

మిగతా 2 లో

## గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల విడుదలపై టీజీపీఎస్సీ కసరత్తు

యూపీఎస్సీ తరహాలో ప్రక్రియ పూర్తికి యోచన

.. వివరాలు 2లో



# ఒరిజినల్ ఎస్ఎస్సీ మెమో కాల్చేసింది నిజమే...?

నా పేరు బుద్దె జయ కృష్ణ మాది లక్ష్మీదేవి పేట గ్రామం, వెంకటాపూర్ మండలం, ములుగు జిల్లా నివాసిని. నేను గత సంవత్సరం హన్మకొండ జిల్లా ఊరుగొండ సమీపంలోని కెఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో తెలుగు సబ్జెక్ట్ టీచర్ గా పనిచేయడం జరిగింది. అలా పని చేసినందుకు గాను మార్చి ఏప్రిల్ జీతాలు ఇవ్వకుండా యాజమాన్యం కాసెట్టి శ్రీధర్ నన్ను ఎన్నో ఇబ్బందుల గురి చేశాడు. నాకు డీఎస్సీ ఎగ్జామ్ ఉ న్నందువల్ల సార్ నాకు జీతం కావాలి అని అడగగా ముందస్తుగా నా ఒరిజినల్ మెమోను ఇక్కడ పెట్టు, అలా చేస్తే నీ జీతం ఇస్తాను, నెక్స్ట్ ఇయర్ కూడా రా స్కూలుకు అని అడగడం జరిగింది. వస్తాను సార్ అని చెప్పి డీఎస్సీ ప్రిపరేషన్ లో భాగంగా నేను వెళ్ళిపోయాను. తర్వాత నెక్స్ట్ అకాడమిక్ ఇయర్ రండి అని కాల్ చేశారు, వెళ్లాను. నాకు మిగతా సాలరీ ఇవ్వండి లాస్ట్ ఇయర్ ది అని అడగగా ఇవ్వకుండా స్కూల్ కు రండి అని ఎన్నోసార్లు అడగడం జరిగింది. నాకు ఆర్థిక ఇబ్బందుల వల్ల నేను రాలేను, నేను రావాలంటే నా జీతం నాకు ఇవ్వండి అని అడిగాను. అలా ఇవ్వకుండా ఎన్నో ఇబ్బందులకు గురిచేశాడు. అలా చేయడం వల్ల నేను రాలేను నా ప్లేస్ లో ఇంకో టీచర్ను తీసుకోండి నేను రాలేను అని చెప్పాను. నేను రాలేదనే కోపంతో నా టెన్త్ మెమోను కాల్చి వేయడం జరిగినట్లు సహచరుల ద్వారా సమాచారం రావడంతో నేను స్కూలు యొక్క పరిధి దామెర పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఇవ్వగా ఎంక్వైరీ లో భాగంగా పోలీసు వారు ఎలాంటి సమాచారం సేకరించకుండా కాలయాపన చేసి నా పిర్యాదు క్లోజ్ జరిగింది. అలా పిర్యాదు క్లోజ్ చేసినట్లు మెసేజ్ రావడంతో నేను ఎంతో ఆశ్చర్యానికి గురవుతూ పోలీస్ స్టేషన్ కి పోయి నా పిర్యాదు ఎందుకు క్లోజ్ చేశారు అని అడగగా ఎలాంటి ఎవిడెన్స్ లేదు అని చెప్పారు. కాగా అప్పటికే నేను విచారణకు దోహదపడు సాక్షాలను కూడా ప్రొడ్యూస్ చేశాను, ఎందుకు ఎవిడెన్స్ లేదు అని ప్రశ్నించాను అయినా ఇలాంటి న్యాయం నాకు ఈ పోలీస్ స్టేషన్లో జరగలేదని ఒకటి రెండు సందర్భాల్లో సీపీ సార్ ని కలిసి పిర్యాదు చేయడానికి వెళ్తే అక్కడి నుండే సార్ ని కలవనీయకుండా రేపు రా.. మాపు రా అంటూ పోలీసు శక్తులే మానసిక అవస్థలకు గురిచేయగా చేసేదేమి లేక నేను కలెక్టర్ ను సంప్రదించి నా యొక్క బాధను వివరించాను. వరంగల్ కలెక్టర్ సీపీకి, హన్మకొండ అడిషనల్ కలెక్టర్ పరకాల ఏసిపికి ఎండార్స్ చేసి పంపించడం జరిగింది. ఈ పిటిషన్లలో భాగంగా ఏసీపీ నామమాత్రపు ఎంక్వయిరీ అనంతరం సాక్షాధారణ నువ్వే తీసుకురా అని నాకు చెప్పడం జరిగింది. సాక్షాదారాలు దొరికేసరికి మూడు నెలల టైం పట్టింది. నా ఒరిజినల్ మెమో కాల్చిన సాక్షాన్ని స్వయంగా నేనే ఎస్ఐ, సీఐ, ఏసీపీ ల ముందు ప్రొడ్యూస్ చేశాను. తర్వాత కేసు పెట్టమని అడగగా మళ్లీ కొత్త పిటిషన్ ఇవ్వండి, పాత పిటిషన్ చెల్లదు అని అంటున్నారు. అసలు ఎంక్వయిరీ చేయాల్సిన బాధ్యత ఎవరిది..? ఎవిడెన్స్ కలెక్ట్ చేయాల్సిన బాధ్యత ఎవరిది..? అది బాధితుడిదా లేక పోలీసు వారిదా.. ఇది నాకు ప్రశ్నార్థకంగా మారిన ఒక కృశ్చన్. దయచేసి నాకు దామెర ఎస్ఐ నుండి మొదలుకొని పరకాల ఏసిపి వరకు ఎలాంటి న్యాయం జరగలేదు. అందువల్ల నాకు న్యాయం చేయాలని వరంగల్ జిల్లా సీపీని కోరుకుంటున్నాను.





**మొదటి పేజీ తరువాయి**

ప్రిపరేషన్ కై కొంత కాలం పాఠశాలకు రాలేనని ప్రిపరేషన్ సంబంధిత ఖర్చులకై అప్పటి వరకు పనిచేసిన శాలరీ కోరగా యాజమాన్యం మళ్ళీ టీచింగ్ కి రావాలి అందుకు గాను ఒరిజినల్ %టూజ% మెమో వారి దగ్గర పెట్టాల్సిందిగా కండిషన్ పెట్టారని బాధితుడు బుద్దె జయకృష్ణ తెలిపారు. తప్పని పరిస్థితుల్లో ప్రిపరేషన్ దృశ్యా, ఆర్థిక వెసులుబాటు దృశ్యా వారి కండిషన్ మేరకు అంగీకరించి మెమో ఇచ్చేయగా అదే సందర్భంలో మధ్య మధ్యలో యాజమాన్యం పాఠశాలకు రావాలని ఒత్తిడి చేయగా, ఇంకా మిగతా పెండింగ్ శాలరీ రాను పోను ఖర్చులకు ఇవ్వాల్సిందిగా కోరిన జయకృష్ణ పట్ల యాజమాన్యం మానసిక భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడ్డారని బాధితుడు జయకృష్ణ అన్నారు. ప్రిపరేషన్ లో ఉన్న సందర్భంలోనే ఓ రోజు సడ్డెన్గా తన మెమోను పొయ్యిలో వేసి కాల్చేశరని సమాచారం రావడంతో మొదట యాజమాన్యంను ప్రశ్నించగా ఇవ్వకపోవడంతో దామెర పోలీస్ స్టేషన్ లో బాధితుడు 2024 జులై 23న పిర్యాదు చేశాడు. ప్రాథమిక విచారణకు దోహదపడు సాక్షాలను దామెర ఎస్ఐ అశోక్ ముందు ప్రొడ్యూస్ చేయగా ఎస్ఐ వీడియో రికార్డింగ్ చేసినట్లు సమాచారం. కాగా పురోగతి లేదు, పిర్యాదు చేసిన సుమారు ఎడు రోజుల్లోనే అట్టి పిర్యాదు క్లోజ్ ఐనట్లు బాధితుడి మొబైల్ కి మెసేజ్ రావడం జరిగింది. విచారణ ఎం చేశారో.. కనీస సమాచారం ఇవ్వకుండా ఎందుకు పిటిషన్ క్లోజ్ చేశారో తెలుపకపోవడంతో ఇంకా బలమైన ఎవిడెన్స్ కై పోలీసులు చేయాల్సిన ఎవిడెన్స్ సేకరణ బుద్దె జయకృష్ణ స్వయంగా మొదలు పెట్టగా మూడు నెలల అనంతరం సంపాదించడం జరిగింది. కాగా శనివారం (నవంబర్ 23న) అయ్యప్ప నిష్ఠ మాలలో ఉన్న మెమోని కాల్చిన వ్యక్తిని దామెర పోలీస్ స్టేషన్ లో ఏసీపీ, సీఐ, ఎస్ఐల ముందు జయకృష్ణ ప్రొడ్యూస్ చేయగా కాల్చిన వ్యక్తి స్వయంగా ఒప్పుకుంటూ వాంగ్మూలం ఇవ్వడం జరిగింది. న్యాయం కోసం పోలీసులు చేయాల్సిన పని బాధితుడే చేసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది అనేది దామెర ఎస్ఐ పని తీరు పట్ల ప్రశ్నార్థకంగా మారింది. అంతే కాక సామాన్యులకు పోలీస్ స్టేషన్ లలో న్యాయం వారి వైపు ఉన్నా పోరాట పటిమ లేకపోతే న్యాయం జరగదేమో అన్న సంకేతాలు కానస్తున్నాయి. ఇకనైనా పోలీసులు మేల్కొంటారా..? బాధ్యతాయుతమైన విధులను నిర్వర్తించి చర్యలు తీసుకొని చట్టాన్ని అమలు చేస్తారా.. లేక డబ్బు, పలుకుబడి ఉన్న యాజమాన్యానికే చుట్టంగా ఉంటారా..? అనేది వేచి చూడాల్సిందే.

## నగర ప్రజల తాగునీటి కష్టాలకు చెక్

హైదరాబాద్, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా వేగం పెంచింది. నగర తాగునీటి అంశంపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశం అయ్యారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జరిగిన ఈ మీటింగ్ లో హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపుపై సీఎం సమీక్షించారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపుపైన సమగ్ర నివేదిక తయారు చేయాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యతపైనపూర్తి అధ్యయనం చేయాలని, రాబోయే డిసెంబర్ 1వ తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె.పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కాగా మూసీ ప్రక్షాళనతో పాటు హిమాయత్ సాగర్, ఉ స్మాన్ సాగర్ పునరుజ్జీవనం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారు. ఈ మేరకు నగర తాగునీటి అవసరాలు తీర్చేందుకు గోదావరి మంచినీటి సరఫరా ఫేజ్-2కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ సైతం ఇచ్చింది. మల్లన్న సాగర్ నుంచి నీటిని తరలించాలని నిర్ణయిస్తూ ఇందుకోసం రూ. 5,560 కోట్లను పురపాలక శాఖ ఇప్పటికే జీవో నంబర్ 345 ను జారీ చేసిన సంగతి తెలిసిందే.%రి

## వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా

**మొదటి పేజీ తరువాయి**

సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 30న మహబూబ్ నగర్‌లో జరుగనున్న రైతు సదస్సు పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని రైతులందరూ మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసే సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహబూబ్ నగర్ రైతుల సభను బహిరంగ సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవసాయం లో వచ్చిన అధునాతన సాగు పద్ధతులు, మెళకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల అధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాట్లు చేయాలని సూచించారు. యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉ పయోగపడేందుకు అందుబాటులోకి వచ్చిన వివిధ కంపెనీ వినూత్న ఉత్పాదనలన్నీ ఇక్కడ స్టాళ్లల్లో ఉంచాలని సీఎం సూచించారు. అధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు అన్నింటినీ అక్కడ ప్రయోగాత్మక ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రైతులందరూ 30న జరిగే సభకు అప్పటికప్పుడు వచ్చి వెళ్లే విధంగా కాకుండా రైతులకు అవగాహన కల్పించేలా మూడు రోజుల పాటు మహబూబ్నగర్ రైతు సదస్సు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. 28వ తేదీ నుంచే ఈ స్టాళ్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. దీంతో రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కొన్ని చోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో పేర్ల తప్పులు, కుటుంబాల నిర్ధారణ కారణాలతో కొందరికి రుణమాఫీ జరగలేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివేదికను అందించారు.

## కేటీఆర్‌పై కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు

**మొదటి పేజీ తరువాయి**

ఆరోపణలు చేస్తుండడంతో తాను కోర్టుకెక్కినట్లు సృజన్ రెడ్డి తెలిపారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్ వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభమయ్యిందని, ఆ కంపెనీకి ఎండీగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టం చేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. అమృత్-2లో ప్యాకేజీ-1 కాంట్రాక్ట్‌ను ఏఎమ్ఆర్-శోధ-ఐహెచ్‌పీ జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నారని ఆయన తెలిపారు. జాయింట్ వెంచర్‌లో కేటీఆర్ చెబుతున్నట్లు శోధకు 80 శాతం కాకుండా 29 శాతం మాత్రమే వాటా ఉందని సృజన్ రెడ్డి వెల్లడించారు. అమృత్ పనులకు ఈ-టెండర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిచారని, పారదర్శక విధానంలోనే కేటాయింపులు జరిగినా కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. మాజీ మంత్రిగా కేటీఆర్‌కు టెండర్ల విధానంపై స్పష్టమైన అవగాహన ఉందని, అయినా తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఆయన తరచూ ఆరోపణలు చేస్తున్నారని సృజన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. లీగల్ నోటీసులు ఇచ్చినా తీరు మార్చుకోనందుకే క్రిమినల్ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు సృజన్ రెడ్డి చెప్పారు.

## మహారాష్ట్రలో 5 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీ

**మొదటి పేజీ తరువాయి**

తీవ్ర ప్రభావం చూపెట్టాయన్నారు. తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర లోని ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తుండడం వలన కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్ర లో ప్రచారం అయ్యాయి అనేది సుస్పష్టమైందన్నారు హరీష్ రావు. బీజేపీ పార్టీ హేమంత్ సోరేన్ పై పెట్టిన అక్రమ కేసులు, అరెస్టులు, పార్టీ చీల్చే ప్రయత్నాలను జార్ఖండ్ ప్రజలు తిప్పి కొట్టారని, బీజేపీ కక్ష సాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయింది. విజయం సాధించిన హేమంత్ సోరెన్ కు శుభాకాంక్షలు తెలిపారు హరీష్ రావు.

## గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల విడుదలపై టీజీపీఎస్సీ కసరత్తు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను విడుదల చేసేందుకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తోంది. యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ ప్రకటన రిలీజైన ఏడాదిలోగా నియామక ప్రక్రియ పూర్తిచేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే 563 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఫిబ్రవరిలో ప్రకటించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పరీక్షల ఆన్సర్ షీట్స్ మూల్యాంకనాన్ని టీజీపీఎస్సీ మొదలుపెట్టగా మెరిట్ ఆధారంగా 1:2 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తిచేసేందుకు 3 నెలల సమయం పడుతుందని కమిషన్ భావిస్తోంది.

**ఒక్కో పేపరు రెండుసార్లు మూల్యాంకనం**

ఈ మేరకు ఒక్కో పేపరును రెండుసార్లు మూల్యాంకనం చేస్తారు. ఒక అభ్యర్థికి మొదటిసారి వచ్చిన మార్కులకు రెండోదశ మూల్యాంకనంలో వచ్చిన మార్కులకు వ్యత్యాసం లేకుంటే ముందుకు వెళ్తారు. తేడా వస్తే మూడోసారి మూల్యాంకనం చేసి ఫైనల్ మార్క్స్ ప్రకటిస్తారు. ఆ మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితాను టీజీపీఎస్సీ కమిషన్ ఫైనల్ చేస్తుంది. ఇక 563 పోస్టులకు టీజీపీఎస్సీ 2024 ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ మొత్తం ఉద్యోగాలకు 4,03,645 మంది అప్లై చేసుకున్నారు. జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా క్వాలిఫై అయిన అభ్యర్థులను 1:50 నిష్పత్తిలో 31,382 మందిని ఎంపిక చేశారు. అయితే మొత్తం 31,403 మంది ప్రధాన పరీక్షలకు హాజరవగా 21,093 మంది మెయిన్స్ పరీక్షలు రాశారు.

## అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరారు

**మొదటి పేజీ తరువాయి**

తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. నియామక ర్యాలీలో ఉ త్తీర్ణత సాధించడానికి సాయం చేస్తామని ఎవరైనా చెబితే నమ్మవద్దని సూచించారు. మోసపూరిత ట్వీట్లు, మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే రిక్రూట్‌మెంట్ కార్యాలయానికి చెందిన ఫోన్ నంబర్లు 040-27740059, 27740205 సంప్రదించాలని సూచించారు.

## దేశ పౌరుల జీవితాల్లో సానుకూల మార్పు కంకణం

**మొదటి పేజీ తరువాయి**

తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని షా అన్నారు. సహకారం ద్వారా దేశాన్ని స్వావలంబనగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ దిశగా ఎన్‌సీడీసీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కోఆపరేటివ్ ఉద్యమానికి ఎన్‌సిడిసి చేసిన సహకారాన్ని సహకార మంత్రి కొనియాడారు, మిలియన్ల కొద్దీ సహకార సంఘాల జీవితాలను మార్చడంలో దాని కీలక పాత్రను నొక్కి చెప్పారు. 60 వేల కోట్ల రూపాయలను అందజేయడంతోపాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, సహకార రంగాన్ని సానుకూలంగా ప్రభావితం చేయగల సామర్థ్యం ఎన్‌సిడిసి విజయాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. ఎన్డీడీబీ మరియు ఎన్సీడీసీ సహాయంతో ఈశాన్య రాష్ట్రాల్లో పాల సహకార సంఘాలను ప్రోత్సహించడంపై షా ప్రత్యేక దృష్టి పెట్టారు. సహకార సంఘాలను ఏకీకృతం చేయడంలో నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. చక్కెర కర్మాగారాల ఆర్థిక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు, నిధులను 25 వేల కోట్ల రూపాయలకు పెంచేందుకు సమగ్ర పంచవర్ష ప్రణాళికను ప్రతిపాదించారు.

## మున్సిపాలిటీల్లోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలకు చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

పట్టణాభివృద్ధి శాఖ చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా వార్డుకు ఒక ఆఫీసర్‌ను నియమించాలని ప్రభుత్వం డెసిషన్ తీసుకున్నది. దీనికి గాను 1,829 మంది గ్రూప్-4 ఉద్యోగులను వార్డు ఆఫీసర్లుగా కేటాయించింది. వీరిలో హైదరాబాద్ రీజియన్‌కు 958 మంది, వరంగల్ రీజియన్‌కు 871 మంది అలాట్ చేసింది.

**50 వేలకుపైగా జనాభాకు ఒక ఆఫీసర్**

రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీల్లో 3,488 వార్డులున్నాయి. ఇందులో 50 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే రెండు వార్డులకు కలిపి ఒక వార్డు ఆఫీసర్, 50 వేలకుపైగా జనాభా ఉంటే ఒక వార్డు ఆఫీసర్‌ను నియమించాలని పురపాలక శాఖ నిర్ణయించింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం, కరీంనగర్, పెద్దపల్లి, రామగుండం, నిజామాబాద్, బోడుప్పల్, ఫీర్జాదిగుడ, జవహర్‌నగర్, నిజాంపేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బడంగ్‌పేట పరిధిలోని ఒక్కో వార్డుకు ఒక్కో ఆఫీసర్‌ను నియమించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మున్సిపాలిటీల్లో రెండు వార్డులకు ఒక ఆఫీసర్‌ను కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగార్థుల్లో ఆందోళన

**మొదటి పేజీ తరువాయి**

తెలిసిందే. అదే సమయంలోనే రైల్వే రిక్రూట్‌మెంట్‌బోర్డు జూనియర్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి డిసెంబర్ 16, 17, 18వ తేదీల్లో పరీక్షలు జరుపుతోంది. అయితే గ్రూప్-2 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల్లో కొందరు ఆర్ఆర్‌బీ జేఈ పరీక్షలకు కూడా అప్లై చేసుకున్నారు. దీంతో ఒకే రోజు రెండు ముఖ్యమైన పరీక్షలు ఉండటంతో ఏ పరీక్ష రాయలో తెలియక అభ్యర్థులు తికమకపడుతున్నారు. ఒక పరీక్ష కోసం మరో పరీక్షను వదులుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. దీంతో ఈ రెండు పరీక్షల్లో ఏదో ఒక పరీక్షను వాయిదా వేయాలని రైల్వే శాఖతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరి ఈ విషయంపై ప్రభుత్వాలు ఏ విధంగా స్పందిస్తాయో అని విద్యార్థులు అయోమయంలో ఉ న్నారు.

## డిసెంబర్ 7 నుంచి జరగనున్న సీఎం కప్ క్రీడా పోటీలు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): సీఎం కప్2024 క్రీడా పోటీలు డిసెంబర్ 7 నుంచి జరగనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా స్పోర్ట్స్‌అథారిటీ తెలంగాణ ఆధ్వర్యంలో నాలుగు దశల్లో నిర్వహించే ఈ పోటీల షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసింది. డిసెంబర్ 7, 8 తేదీల్లో గ్రామ స్థాయి, 10-12 వరకు మండల స్థాయి, 16- 21 వరకు జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయి. జిల్లా స్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా ఏడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహిస్తారు.

## ముమ్మరంగా కొనసాగుతోన్న కులగణన సర్వే



**మొదటి పేజీ తరువాయి**

పూర్తి కాగానే, మరి కొన్ని జిల్లాల్లో 90 శాతానికి పైగా సర్వే కొనసాగుతుండగానే, ఇదే సమయంలో డేటాను కంప్యూటరీకరణ చేయాలని సూచించారు. ఈ సర్వే డాటా నమోదులో డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యూమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వేలో మొత్తం 1,16,93,698 నివాసాలు గుర్తించగా, శనివారం వరకు 1,05,03,257 నివాసాలలో సర్వే పూర్తి చేసింది. 89.8 శాతం సాధించిందని, 2,61,384 నివాసాలకు సంబంధించిన సర్వే వివరాలు కంప్యూటరీకరణ చేసినట్టు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 25,05,517 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా నేటి వరకు 17,47,056 నివాసాలు సర్వే పూర్తిచేసి 70 శాతానికి చేరుకుందని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారాలు తార్నాక రోడ్లపై దర్శనమిచ్చాయంటూ నిన్న సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకున్నట్టు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరు గౌతం పొత్రు బీసీ కమిషన్ ఛైర్మన్‌కు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే బీసీ కమిషన్ ఛైర్మన్ సంబంధిత కలెక్టరును వివరణ కోరగా, మేడ్చల్ కలెక్టర్ జరిగిన సంఘటనను వివరించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు నంబర్ 27కు సంబంధించిన సర్వే ఫారాలను సూపర్ వైజర్ తన వాహనంలో తీసుకుని వెళ్తుండగా కిందపడిపోయినట్టు గుర్తించారు.

వీటిని గమనించిన జలమండలి సిబ్బంది వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వగా ఆ ఫారములను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్ వైజర్‌ను సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకున్నట్టు కలెక్టరు తన నివేదికలో పేర్కొన్నారు.



## మావోయిస్టుల దుశ్చర్యను నిరసిస్తూ ఆదివాసీల ర్యాలీ

**మావోయిస్టు పోరాటం అంటే చంపటమేనా అంటూ నినాదాలు**

ములుగు, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): మావోయిస్టుల దుశ్చర్యను నిరసిస్తూ శనివారం ఉదయం ఆదివాసీలు, ఆదివాసీ సంఘాల నాయకులు ఏటూరునాగారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నాకు కూర్చున్నారు. శుక్రవారం వాజేడు మండల మండల పరిధిలోని పెనుగోలు గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీలు ఉయిక రమేష్, ఉయిక అర్జున్‌ను మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ నెపంతో హతమార్చారు. దీంతో దుశ్చర్యను వ్యతిరేకిస్తూ ఏటూరు నాగారం వై జంక్షన్ నుంచి బస్టాండ్ వరకు మావోయిస్టులు డౌన్ డౌన్, మావోయిస్టు పోరాటం అంటే ఆదివాసీలను చంపటమేనా అంటూ నినాదాలు చేస్తూ 3 వేల మంది ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వహించారు.

## విడుదలైన 2వ దశ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లిస్ట్




**మొదటి పేజీ తరువాయి**

చేసింది. ఈ దశలో 26 నియోజకవర్గాలకు స్కూల్స్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఇదివరకే 28 నియోజకవర్గాలకు మంజూరు చేసిన సర్కార్.. రెండో విడతలో మరో 26 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు అనుమతులు మంజూరు చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే దగ్గర విద్యనభ్యసించడానికి ప్రభుత్వం ఈ పాఠశాలను ఏర్పాటు చేస్తోంది.

**మంజూరైన 26 నియోజకవర్గాల వివరాలు:**

బోధన్, పెద్దపల్లి, డోర్నకల్, సత్తుపల్లి, వైరా,
కోదాడ, కొత్తగూడెం, నకిరేకల్, నాగార్జునసాగర్
తాండూర్, మక్తల్, రామగుండం, నారాయణపేట
జుక్కల్, చొప్పదండి, కల్వకుర్తి, నిజామాబాద్ రూరల్
వనపర్తి, చేవెళ్ల, జగిత్యాల, వికారాబాద్, గద్వాల్
ధర్మపురి, మెదక్, మేడ్చల్, ఆర్మూర్

తీన్మార్
తెలుగు దినపత్రిక

## పిల్లలకు సోషల్ మీడియా నిషేధం..

ప్రస్తుతం చిన్నపిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు మొబైల్ ఫోన్‌తోనే ఎక్కువ సేపు గడుపుతున్నారు. దీనికి తోడు సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక ఈ పరిస్థితి మరీ తీవ్రమైంది. ఎప్పుడైనా సోషల్ మీడియా యాప్‌ల్లో అంతరాయం కలిగితే వినియోగదారులు ఎంతో గాబరా పడుతుంటారు. దీన్ని బట్టి సోషల్ మీడియా ప్రభావం మనుషులపై ఎంతగా ఉంటుందో చెప్పవచ్చు. అయితే ఈ వినియోగం పిల్లల జీవితంపై ఎక్కువ వ్యతిరేక ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. పిల్లలు మానసిక కుంగుబాటుతో పాటు అనేక సమస్యలకు గురవుతున్నారు. ముఖ్యంగా అమ్మాయిల విషయంలో అశ్లీల దృశ్యాలు, చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం పరిపాటి అవుతోంది. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించేలా చట్టాన్ని తీసుకురావడానికి విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం స్వాగతించాల్సిందే. నవంబర్ 18న ఆస్ట్రేలియా పార్లమెంట్ సమావేశంలో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ప్రజా ప్రతినిధులు ఆమోదించిన 12 నెలల తరువాత ఈ చట్టం అమలులోకి వస్తుందని చెప్పారు. తల్లిదండ్రుల సమ్మతి ఉన్న పిల్లలకు లేదా ఇప్పటికే అకౌంట్స్ ఉన్న పిల్లలకు కూడా ఇందులో మినహాయింపు ఉండబోదని స్పష్టం చేశారు. ఈ చట్టం అమలైన తరువాత ఎక్స్, టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు 16 ఏళ్ల లోపు పిల్లలను తమ సైట్ల నుంచి ఎలా మినహాయించాలో ఆలోచించాలని సూచించారు. నిర్దేశించిన వయో పరిమితిని సోషల్ మీడియా సంస్థలు ఉల్లంఘిస్తే జరిమానా తప్పదు. పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఈ జరిమానా వర్తించదు. చిన్నపిల్లలకు యాక్సెస్ నిరోధించే బాధ్యత సోషల్ మీడియా సంస్థలదే. ఆ బాధ్యత తల్లిదండ్రులు లేదా యువతపై ఉండదు. దీనిపై ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా, హెడ్ ఆఫ్ సేఫ్టీ యాంటిగోన్‌డేవిస్ ప్రభుత్వం నిర్ణయించే వయో పరిమితులను తమ సంస్థ గౌరవిస్తుందని చెప్పారు. అయితే ఈ నిబంధనలను ఎలా అమలు చేయాలన్న దానిపై లోతైన చర్చ అవసరమన్నారు. యాప్ స్టోర్‌లలో, ఆపరేటింగ్ సిస్టమ్‌లలో సమర్థవంతమైన టూల్స్‌తో తల్లిదండ్రులు వారి పిల్లలు ఏ యాప్ వాడాలో నియంత్రించవచ్చని చెప్పారు. ఇది చాలా సులభమైన, సమర్థవంతమైన పరిష్కారం అని అభిప్రాయపడ్డారు. గత ఏడాది 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించాలని ఫ్రాన్స్ ప్రతిపాదించింది. కానీ వినియోగదారులు, తల్లిదండ్రుల సమ్మతితో నిషేధాన్ని దాటవేయగలిగారు. అమెరికాలో 13 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియాను యాక్సెస్ చేయాలంటే తల్లిదండ్రుల సమ్మతి తప్పనిసరిగా ఉండాల్సిందే. 13 ఏళ్లకన్నా తక్కువ వయసు పిల్లలకు సోషల్ మీడియా నిషేధించాలని చాలా సోషల్ మీడియా సంస్థలు విధానాలను ఏర్పర్చుకున్నాయి. బ్రిటన్ మీడియా రెగ్యులేటర్ 'ఆఫ్‌కామ్' 2022లో నిర్వహించిన అధ్యయనంలో బ్రిటన్ లోని 80% మంది పిల్లలు 12 ఏళ్ల వయసులోనే సోషల్ మీడియా అకౌంట్లు కలిగి ఉన్నారని బయటపడడం విశేషం. అమెరికా సర్జన్ జనరల్స్ ఆఫీస్‌కు చెందిన 2023 అడ్వైజరీ అధ్యయనంలో సోషల్ మీడియా నుంచి పిల్లలను నెల రోజుల కన్నా ఎక్కువ కాలం దూరంగా ఉంచితే వారికి మానసిక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని స్పష్టమైంది. మన దేశంలో లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సోషల్ మీడియాకు ఏ విధంగా నిమగ్నం అయిపోతున్నారో అధ్యయనం నిర్వహించింది. సోషల్ మీడియా ప్రభావం 9 ఏళ్ల నుంచి 17 ఏళ్ల పిల్లలపై ఎలా ఉంటుందో తెలుసుకోడానికి ఆగస్టు 16 నుంచి అక్టోబర్ 31 వరకు 368 అర్బన్ జిల్లాల్లో 13,743 మంది తల్లిదండ్రులపై సర్వే చేయగా 70,000 స్పందనలు వచ్చాయి. 66 శాతం తల్లిదండ్రుల్లో 47% మంది తమ పిల్లలు ప్రతిరోజూ మూడు నాలుగు గంటలు, 10 శాతం తల్లిదండ్రులు తమ పిల్లలు ఆరు గంటలకు మించి సోషల్ మీడియాలోనే లీనమైపోతున్నారని వెల్లడించారు. 58% తల్లిదండ్రులు తమ పిల్లల్లో దూకుడుతనం కనిపిస్తోందని, 49% తల్లిదండ్రులు తమ పిల్లలు అసహనంగా ఉంటున్నారని, మరో 49% మంది తమ పిల్లలు నీరసంగా ఉంటున్నారని తెలిపారు. 42 శాతం మంది తమ పిల్లలు కుంగుబాటుకు గురవుతున్నారని, 30% మంది తమ పిల్లలు అన్ని విషయాల్లో అత్యుత్సాహం చూపిస్తుంటారని చెప్పారు. ఏదేమైనా పిల్లల మానసిక ప్రవర్తనపై, ఆరోగ్యంపై సోషల్ మీడియా అనేక విధాలుగా వ్యతిరేక ప్రభావం చూపిస్తున్నట్లు స్పష్టమవుతోంది. అయితే ఆస్ట్రేలియాలో పిల్లలకు సోషల్ మీడియా నిషేధం అమలు ఎలా సాధ్యమవుతుందో ముున్ముందు గమనించాల్సిందే.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హనుమకొండ జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, గురుకులాలు, కెజీబీవీలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థులకు అందించే భోజనం పై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడారు. వివిధ శాఖల అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి పాఠశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, తదితర అన్ని సంస్థలలో ఆహారాన్ని అందించేందుకు ప్రమాణాలతో కూడిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అదేవిధంగా మల్టీ డిసిప్లనరీ టాస్క్ ఫోర్సును ఏర్పాటుచేసి గత రెండేళ్లలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగిన హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి సంఘటనలు గల కారణాలను, సమస్యలకు పరిష్కారాలు చూపాల న్నారు. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లతో కూడిన ఫుడ్ సేఫ్టీ టీం ను ఏర్పాటు చేయాలని, అందులో పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను కూడా చేర్చాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ హాస్టళ్లు, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, ఆహార పదార్థాల నిల్వ, వంట పాత్రలను శుభ్రం చేయడం, ఆహారాన్ని వడ్డించడం వరకు క్షుణ్ణంగా అధికారులు తనిఖీ చేయాలని జిల్లాల కలెక్టర్లను సి ఎస్ ఆదేశించారు. భవిష్యత్తులో హాస్టళ్ల లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మినీ కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భోజనం అందించే ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలన్నారు. వంట పాత్రలు, వంట వండే ప్రాంతం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన పౌష్టికాహార భోజనం పై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. 107 అన్నిరకాల హాస్టల్స్ భోజనం అందించే విధానాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా అధికారులతో ప్రతిరోజు పరిశీలించి నివేదికనుఅందజేయాలన్నారు. పాఠశాల, హాస్టల్స్ లో భోజనం, తాగునీరు, పరిశుభ్రత, టాయిలెట్స్ నిర్వహణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని, వంట చేసే ప్రాంతంలో పరిశుభ్రత పాటించేలా, టాయిలెట్స్ నిర్వహణ బాగుండేవిధంగా పర్యవేక్షించేం దుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని డీఈవో వాసంతిని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత హాస్టల్స్ ఉన్న పరిధిలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఎంపిడీవోలు, తహసీల్దార్లు వాటిని పర్యవేక్షించాలన్నారు. హాస్టల్స్ ను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రాలను సంబంధిత సూపర్వైజర్లు, సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు హాస్టళ్లను జిల్లా అధికారులు తనిఖీ చేశారు. దీనిలో భాగంగా హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో ఉన్న వంట సామగ్రి తో పాటు వంటగదిని పరిశీలించారు. హనుమకొండలోని ఎస్సీ కాలేజీ బాయ్స్ హాస్టల్ ను జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అశోక్ కుమార్ తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత హనుమ కొండ లోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల కళాశాలను తనిఖీ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాలరాజు ఒగ్లాపూర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, పరకాల లోని ఎస్సీ బాలికల పాఠశాల కళాశాల, హనుమకొండలోని మైనారిటీ బాలుర పాఠశాల కళాశాల లను తనిఖీ చేశారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మల్లయ్య వేలేరు మండలం లోని కేజీబీవీ పాఠశాల కళాశాలను తనిఖీ చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీలత కాజీపేట లోని బీసీ బాయ్స్ హాస్టల్ తో పాటు హనుమకొండ లోని బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, బీసీ వెల్ఫేర్ డీడీ రాం రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, గురుకులాలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# వివాదాలు లేనప్పుడు ప్రశాంత, అభివృద్ధి ఉంటుంది

**- జాతీయ లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ పద్నాల్గవ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకొని రాజి మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు గారు అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయవాదులతో లోక్ అదాలత్ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ




మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, స్పెషల్ పి . పి. విష్ణువర్ధన్ రావు, అడిషనల్ పి.పి. ఎండి రఫీక్, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, కొత్తపల్లి చిరంజీవి, పారనంది సురేందర్, రావుల రమేష్, మడిపెల్లి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వరంగల్ జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్య శారద శనివారం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడమైనది. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ పక్కగా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. నవంబర్ 30 లోగా డాటా ఎంట్రీ పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించడమైనది. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, సిపిఓ గోవిందా రాజన్, వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఈడీఎం రాజకుమార్ లు ఉన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

**- దివ్యాంగులను చిన్నచూపు చూడవద్దు**

**- జిల్లా స్థాయి క్రీడోత్సవలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సీతక్క**



ములుగు జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): దివ్యాంగులను ఎవరు చిన్నచూపు చూడవద్దని, దివ్యాంగులు ఆందోళన చెందకుండా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల మైదానంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్రీడోత్సవలను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, గ్రంథాలయాల చైర్మెన్ రవి చందర్ లతో కలిసి మంత్రి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అవయవాలు పని చేస్తే లేవని ఆవేదన చెందకుండా క్రీడలలో, ఉద్యోగ రంగాలలో రాణించాలని కోరారు. గత పాలకులు దివ్యాంగుల సంక్షేమం కోసం 10 కోట్ల రూపాయలను కేటాయించగా నేటి ప్రజా ప్రభుత్వం 50 కోట్లను కేటాయించిందని, ఇప్పటికే వికలాంగులకు పలు రకాల వాహనాలు అందిస్తుండగా రానున్న రోజులలో వారు వ్యాపారాలు చేసుకుని అభివృద్ధి చెందడానికి మాడల్ వాహనాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తూల రవి, దివ్యాంగుల సంఘాల నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్సీలో సౌకర్యాలు కల్పించాలి



### మండల ప్రజలకు వైద్యాన్ని అందించాలి

నేరేడుచర్ల, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పి వై ఎల్ పి ఓ డబ్ల్యు నాయకులు సందర్శించి హాస్పిటల్ సిబ్బంది వివరాలు తెలుసుకొని ప్రైవేట్ ఆస్పత్రుల మీద ఎంక్వయిరీ పెట్టాల్సిందిగా కోరడం జరిగింది. మరియు గరిడేపల్లి నేరేడుచర్ల పాలకీడు మండల ప్రజలకు వైద్యాన్ని అందించాలి 50 పడకల ఆసుపత్రిగా విస్తరించాలి కోరారు ఇట్టి కార్యక్రమంలో వాస కరుణాకర్ పి ఓ డబ్ల్యు డివిజన్ కమిటీ అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మి హాస్పిటల్ స్టాఫ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సండే సత్యమ్మ, మరియమ్మ, శైలజ, రేష్మ, శ్యామల పావని మాలాంబి సటు నాగేంద్ర తదితరులు. పాల్గొనడం జరిగింది.

# చలి కాలం తీసుకోవాలిసిన జాగ్రతలు

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. రాత్రి వేళ పొగ మంచుతో కూడిన గాలులు వీస్తున్నాయి రానున్న రోజుల్లో చలితీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ జి మురళీధర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదముందని, ఈ నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులు, చిన్నారుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఎందుకంటే వారిలో రోగ నిరోదక శక్తి తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.



**చలికాలంలో వచ్చే వ్యాధులు**

చలి కారణంగా జ్వరం వంటిపై దద్దుర్లు రావచ్చు. దగ్గు, ముక్కు కారడం, శ్వాస సంబంధిత సమస్యలు, గొంతు నొప్పి, తుమ్ములు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి లక్షణాలు ఉన్న చిన్నారుల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఏర్పడి నిమోనియా బారిన పడే అవకాశం ఉందని, గాలిద్వారా సూక్ష్మ జీవులు శరీరంలో ప్రవేశించి తెల్ల రక్తకణాలను నిర్వీర్యం చేయడంతో రోగ నిరోధక శక్తి తగ్గుతుందని కాబట్టి ప్రజలు క్రింద తెలిపిన జాగ్రతలు పాటించాలని తెలిపారు. చిన్న పిల్లలు వెచ్చగా ఉండటానికి స్వెటర్లు వేసి చెవులకు వెచ్చదనం కోసం టోపి పెట్టాలి. వీలైతే కాళ్లకు చేతులకు సాక్సులు, గ్లౌస్ లు వేయాలని నెలల వయసు గల చిన్నారులను తల్లి పొత్తిళ్లలో పడుకోబెట్టాలని, ఉదయం పూట ఎండలో ఉంచాలని, చిన్నారులతో ఉదయం ప్రయాణాలు చేయొద్దని, పిల్లలకు అవసరమైన అన్ని టీకాలు ఇప్పించాలని, రాత్రి వేళల్లో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికిలు తలుపులు మూసి వేసి వెచ్చదనం కోసం వేడి నిచ్చే హైవోల్టేజీ బల్బులను వేయాలని, ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వాడకూడదని కాచి చల్లార్చిన నీటిని తాగించాలని. వేడి వేడి ఆహార పదార్థాలను తినిపించాలని, కూల్డ్రింక్స్, ఇతర తినుబండారాలకు దూరంగా ఉంచాలని ఆయన తెలిపారు.

# లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

### జిల్లా పౌరసంబంధాల అధికారి

వరంగల్ జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ప్రతి నెల రూ.3000/-ల చొప్పున పెన్షన్ను మీడియా అకాడమి ద్వారా అందించడం జరుగుతున్నది. కావున వరంగల్ జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025 కు సంబంధించిన లైఫ్ సర్టిఫికేట్లను వరంగల్ జిల్లా పౌరసంబంధాల కార్యాలయంలో తేది.27.11.2024 లోపు అందజేయాలని జిల్లా పౌరసంబంధాల అధికారి మొహమ్మద్ అయూబ్ ఆలీ నేడొక ప్రకటనలో తెలిపారు.

# మహబూబాబాద్ జిల్లాలో జరిగే రైతు ధర్నాను విజయవంతం చేయాలి

**– బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి**



ములుగు, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రైతులు గిరిజనులు, దళితులు మరియు ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా నవంబర్ 25న మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన తలపెట్టిన గిరిజన రైతు ధర్నాకు ఈనెల 25 సోమవారం ఉదయం 10 గంటలకు మొదలవుతుందని చలో మహబూబాబాద్ అంటూ పిలుపునిచ్చారు ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, కావున ఇట్టి ధర్నా కార్యక్రమానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు మరియు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మరియు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల అనుబంధ నాయకులు పట్టణ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పిఎసిఎస్ డైరెక్టర్లు మరియు గ్రామ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు అత్యధికంగా హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా బడే నాగజ్యోతి కోరారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటకాలను పరిశీలించారు. స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్‌లను తనిఖీ చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో



కొనసాగుతున్నదని భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉన్నదని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి స తీసుకు రాగా జిల్లా విద్యాశాఖ అధికారి తో ఫోన్లో మాట్లాడి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను మరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, శీతాకాలం దృష్యా స్నానాలకు వేడి నీటిని అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ మాత్రమే అందించారని మరొక జత యూనిఫామ్ అందించాలని డిఈఓను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

**– ఫీజు రియంబర్స్ మెంట్ విడుదలపై ఎందుకు నిర్లక్ష్యం**

**– డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి**




పరకాల, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ విడుదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజులు విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం పరకాలలో జరిగిన డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఫీజులు విడుదల కాకపోవడంతో, విద్యార్థులు ఫీజులు కట్టలేక, చదువు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేసే ప్రభుత్వం విద్యార్థుల ఫీజులు విడుదల చేయడంలో మాత్రం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఫీజులు పెండింగ్లో ఉండడం వల్లే విద్యార్థులకు ఈ పరిస్థితి వచ్చిందని, ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన ప్రభుత్వం విద్యార్థులను మాత్రం మొండి చెయ్యి చూపింది. ఎన్నికల ముందు పెండింగ్లో ఉన్న ఫీజులు అన్ని విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం హామీని నెరవేర్చలేదని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని , కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సర కాలం అవుతున్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల మాత్రం మాట దాటవేస్తుందని, దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, పరీక్ష సమయంలో కాలేజీలు బంద్ కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ ,స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు జి.శివ శంకర వరప్రసాద్, ఎన్. విజేందర్ రెడ్డి, ఎస్ సాయి మనోజ్, ఓ.అంజి, డి.జాషువా, బి.భరత్, జి. సత్యశోదక్, వెంకటేష్, మహేష్ చంద్ర, నూరుద్దీన్ జాన్ పాల్గొన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియ జరుగుతున్న కంప్యూటరీకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెబ్సైట్ పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పూర్తయ్యేలా



చూడాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఎలాంటి తప్పులు లేకుండా సరైన విధంగాహౌస్ లిస్టింగ్ ప్రకారం అన్ని కుటుంబాల పూర్తి వివరాలను నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు సూచించారు. అవసరమైతే ఆన్ లైన్ కు కావాల్సిన మరిన్ని అదనపు కంప్యూటర్ లను వెంటనే ఏర్పాటు చేయించాలన్నారు. ప్రతి రోజు 45 వరకు ఫార్మ్ ల కంప్యూటరీకరణ చేయాలని తెలిపారు. ఎన్యూమరేషన్ బ్లాకులకు అనుగుణంగా కంప్యూటర్ తో పాటు ఆపరేటర్ లను తీసుకొని, సర్వే ఫార్మ్ లను ఇవ్వాలన్నారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకుపౌష్టిక ఆహారం అందించాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలవుతున్నది అనే తీరు పైన వరంగల్ మండలంలోని మట్టేవాడ,గిర్మాజీ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికతనికి నిర్వహించడమైనది. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా మట్టేవాడ హై స్కూల్, గిర్మాజిపేట హైస్కూల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్స్ బాక్స్ ను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించడమైనది. అందులో ఉన్న కంప్లైంట్స్ ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి అందులో విద్యార్థుల కు మధ్యాహ్న భోజన పథకంలో ఆహార విషయంలలో సరిగా వండడం లేదని, వచ్చిన కంప్లైంట్స్ ని పరిశీలించి అందుకు గల కారణాలను పరిశీలించవలసిందిగా డిఈఓ జగదీశ్వర్ ను అదేశించడమైనది. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశీలించి పాఠశాలల్లో చుట్టు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడానికి గమనించి చుట్టు పరిసరాలలో శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను అదేషించడమైనది. పాఠశాల పరిసర ప్రాంతాలలో నీటి ట్యాంక్ లీకేజీని గమనించి లికేజిని అరికట్టుటకు నివేదికలు సమర్పించి నీటి వృదను అరికట్టాలని సూచించారు. పాఠశాల క్లాస్ రూమ్లను పరిశీలించి విద్యార్థులతో వారి భవిష్యత్తు లో మీరేం అవ్వాలనుకుంటున్నారు అనే అంశం పై పిల్లల యొక్క భవిష్యత్తు ఆలోచనల పైన పిల్లలతో సంభాషించారు. పాఠశాలలోని వంటగదిని, వంట సామాగ్రి నిల్వలు గదిని పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ రోజు పిల్లల కోసం తయారు చేసిన మధ్యహ్నం భోజనంను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన



విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో వరంగల్ తాహసిల్దార్ ఇక్బాల్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, యజమాన్యం వారి వెంట ఉన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం

**ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తాం**

**ఇప్పటికే ఐదు గ్యారెంటీలు విజయవంతంగా అమలు**

**త్వరలోనే మరో రెండు అమలు చేస్తాం**

**ఆరోపణలు చేస్తున్న వారికి నిజాలు తెలియజేయాలి**

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**



ములుగు జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలన కళాయాత్ర ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని, ఇచ్చిన హామీలలో ఇప్పటికే ఐదు పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని, మరో రెండు గ్యారెంటీ త్వరలో అమలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలపై రెండు బృందాల కళాకారులు గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ వివరాలను తెలియజేస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో కళాకారులు నిర్వహిస్తున్న కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేత, పది లక్షల రూపాయల లోపు ఆరోగ్యశ్రీ పథకాలను విజయవంతంగా అమలు చేయడం



జరుగుతుందని, మరో రెండు పథకాలు అయినా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు, పింఛన్ల పెంపు కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో 21 లక్షల మంది రైతులకు 16 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయగా మేము అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 13 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, డిసెంబర్ 9వ తేదీ లోగా మిగిలిన రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, పది నెలల కాలంలోనే 53 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని రానున్న వారం రోజుల్లో మరో తొమ్మిది వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. డీఎస్సీ ద్వారా ములుగు జిల్లాలో 195 మందిఉద్యోగాలు పొందారని అన్నారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి ప్రజల ముందు ఉంచుతామని, కళాకారులు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వంపై కొందరు కావాలని ఆరోపణలు చేస్తున్నారని గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను పొందుతున్న వివరాలను వివరించాలని సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. రఫిక్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టిఎస్ఎస్ కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడ వీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకు న్నారు. అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.

# తక్షణమే ఆరు వేల పింఛన్ ఇవ్వాలి

దేవరకద్ర, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామ అధ్యక్షులు పరిసరాములు కార్యదర్శి మన్యం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వికలాంగులకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీ 4వేలు నుండి 6వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు తక్షణమే 6వేలు రూపా యలు పింఛన్లు ఇవ్వాలని గ్రామ పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్నయ్య గ్రామ కమిటి సబ్యులు సంతన్న కొండన్నబాలచంద్రయ్య శివమ్మ ఆంజనేయులు సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎల్కెజి విద్యార్థుల ఫ్లవర్స్ డే

**- పువ్వుల మయమైన నివేదిత పాఠశాల**

**- వివిధ రకాల పువ్వుల గెటప్ లో పాల్గొన్న విద్యార్థులు**

దేవరకద్ర, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని నివేదిత పాఠశాలలో ఎల్.కె.జి విద్యార్థులకు పాఠ్యాంశాలలో భాగంగా నిర్వహించిన ఫ్లవర్స్ డే ఎంతగానో ఆకట్టుకుంది. ఎల్.కె.జి విద్యార్థులు వివిధ రకాల పువ్వుల వేషధారణలో పాల్గొని,చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పకృతి లో సహజ సిద్ధంగా లభించే పువ్వుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రిన్సిపాల్ చంద్రయ్య,వైస్ ప్రిన్సిపాల్ వీణ, కో అర్డినేటర్ స్వప్న మరియు ఉపాధ్యాయులు వెంకటేశ్వరమ్మ, ప్రీతి,నందినీ, భవానీ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు తొలగిన అనిశ్చితి

సిల్చర్: మణిపుర్‌లో వివిధ హింసాత్మక ఘటనల్లో మరణించిన 9 మంది మృతదేహాల అప్పగింతపై కొద్ది రోజులుగా నెలకొన్న అనిశ్చితి శుక్రవారం తొలగిపోయింది. శవపరీక్ష అనంతరం అస్సాంలోని సిల్చర్ వైద్య కళాశాల ఆస్పత్రి నుంచి మృతదేహాలను తీసుకెళ్లడానికి బాధిత కుటుంబాలు నిరాకరిస్తూ వచ్చాయి. న్యాయం జరిగే వరకూ మృతదేహాలు తీసుకెళ్లబోమంటూ భీష్మించగా ఎట్టకేలకు అధికారులు వారిని ఒప్పించారు. దీంతో మృతదేహాలను మణిపుర్‌లోని జిరిబామ్‌కు తరలించారు. ఆ వెంటనే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య మృతులకు అంత్యక్రియలు నిర్వహించారు.

మైతేయ్ వర్గానికి చెందిన తొమ్మిది మంది మృతుల్లో ఆరుగురు ఈ నెల 11న అపహరణకు గురైన మహిళలు, చిన్నారులు ఉన్నారు. మరో ఇద్దరిని గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 11న హత్య చేశారు. ఇంకొకరు పోలీసుల కాల్పుల్లో మృతి చెందారని చెబుతున్నారు. ఈ ఘటనలపై జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)తో దర్యాప్తు జరిపించాలని



బాధిత కుటుంబాలు డిమాండ్ చేశాయి. ఈ నెల 11 జిరిబామ్ జిల్లాలో సాయుధ బలగాల కాల్పుల్లో మృతి చెందిన 10 మంది కుకీలను మిలిటెంట్లుగా ప్రకటించాలని వారు పట్టుబట్టారు. ఈ పది మంది కుకీల మృతదేహాలను ఈ నెల 16న చురాచాంద్‌పుర్‌కు తరలించారు.

# జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్లను తనిఖీలు

**- ఆసుపత్రి ఆవరణలో దరల పట్టికను ప్రదర్శించాలి**

**- జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్**

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): శనివారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు ఆసుపత్రి ఆవరణలో దరల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని జిల్లాలో క్రమం తప్పకుండ తనికీలు చేపట్టడం జరుగుతుందని, ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం గా జిల్లా వైద్య ఆరోగ్య



శాఖ కార్యలయం లో నమోధు చేయించుకోవాలని ఏమైనా పొరపాట్లు తనికీల లో గుర్తిస్తే చర్యలు తీసుకుంటుమని తెలిపారు. ఇట్టి తనికీలో డిప్యూటీ మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# దుర్భరంగా చేనేత కార్మికుల బతుకులు

**- 10న చేనేత కార్మికుల సమస్యలపై సెమినార్**

**: చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు**

**- చేనేత కార్మికుల సమస్యలపై అధ్యయన యాత్ర ప్రారంభం**

హయత్ నగర్: చేనేత కార్మికుల బతుకులు దుర్భరంగా ఉన్నాయని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు అన్నారు. రంగారెడ్డి జిల్లా మన్సూరాబాద్‌లోని సహారా ఎస్టేట్స్ వద్ద గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేనేత కార్మికుల సమస్యలపై అధ్యయన యాత్ర జీపుజాతను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల సమస్యలను తెలుసుకునేందుకు తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, సహాయ కార్యదర్శి నరహరి ఈ పర్యటన చేపట్టినట్టు చెప్పారు. సమస్యల పై అధ్యయనం అనంతరం వచ్చే నెల 10న సుందర య్య విజ్ఞాన కేంద్రంలో సెమినార్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి గత ప్రభుత్వం అందించిన సబ్సిడీలు కొనసాగించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని



అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే ఇప్పటి వరకు 16 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని వివరిం చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని త్రిఫ్ట్, యారన్ పథకాలకు సబ్సిడీలు యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో రూ. 1200 కోట్ల బడ్జెట్ కేటాయిస్తే.. ఈ ప్రభుత్వం రూ. 200 కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు. హ్యాండ్లూమ్, పవర్ లూంను వేర్వేరు చేయాలని కోరారు. చేనేత కార్మికుల సమస్య పరిష్కారానికి గ్రామాల్లో పర్యటన చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు కురపాటి రమేష్, పెంటయ్య, కోశాధికారి శేఖర్, సహాయ కార్యదర్శి మూషం నరహరి, జిల్లా అధ్యక్షులు చెరుకు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో బీఆర్యస్ కార్యాలయం నందు బిఆర్యస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బిఆర్ యస్ మండల అధ్యక్షులు సురేష్ బాబు మాట్లాడుతూ ఎంతోమంది బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులను లాయర్లు డాక్టర్లుగా తయారు చేసి విద్య వ్యవస్థలో చెరగని ముద్ర వేసి అందరి భరోసా సంక్షేమానికి చిరునామా అందరి జీవితాల్లో చిగురించే ఆశ భవిష్యత్తు తరాలకు మార్గదాత ఒక సామాన్యుడిగా పుట్టి దేశం గర్వించే దగ్గ అసమాన్యుడిగా ఎదిగిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ చైర్మన్ నాగేళ్ల శ్రీధర్, రాపోలు నవీన్ కుమార్, లింగయ్య



యాదవ్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ చందమళ్ళ జయబాబు, సుదర్శన్, పిచ్చిరెడ్డి, షేక్ హుస్సేన్, పెద్దపంగ ఉపేందర్, ఇంజమూరి రాజేష్, గురవయ్య, జీలకర్ర రామస్వామి, బుడిగే సతీష్ వాసు, జింకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అగ్రగామిగా తెలంగాణ మత్స్యశాఖ

**- ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డు రావటం గర్వకారణం : మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్**

హైదరాబాద్: రాష్ట్రంలో 2024 సంవత్సరానికి గాను ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును గెలుచుకోవటం గర్వంగా ఉందని మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, డైరెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మత్స్యశాఖ చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, అభివృద్ధి దృష్టికోణాన్ని గుర్తించి, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారని పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి వారు శుక్రవారం అధికారికంగా అందించారు. తెలంగాణ మత్స్యశాఖ దేశంలో అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రంలో 5,901 మత్స్య సహకార సంఘాలు 4,13,120 సభ్యులతో పనిచేస్తున్నాయి. డిసెంబర్ 2023 నుంచి 225 కొత్త సంఘాలను ఏర్పాటు చేసి, 8,069 కొత్త సభ్యులను చేర్చడం ద్వారా సహకార సంఘాల విస్తరణను బలోపేతం చేసింది. బీమా పథకంలో భాగంగా 4.16 లక్షల మత్స్యకారుల జీవితాలను కాపాడటానికి రూ. 139.77 లక్షల ప్రీమియం చెల్లించి ఆదర్శంగా నిలిచింది. కొత్త మత్స్య కుంటల నిర్మాణం కోసం రూ. 2145.44 లక్షల వ్యయంతో 195.94 హెక్టార్లకు అనుమతులు మంజూరు




చేసింది. మంచిర్యాల జిల్లా ఎల్లంపల్లి జలాశయం వద్ద కొర్రమీను చేపల సంరక్షణ కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఐసీఏఆర్-సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్‌వాటర్ అక్వాకల్చర్ (సీఐఎఫ్ఏ) సహకారంతో ఏర్పాటు చేయనున్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ. 47.03 కోట్ల వ్యయంతో ఆధునిక మత్స్య మార్కెట్ నిర్మాణం జరుగుతోంది. "ఇందిరా మహిళ శక్తి" పథకంలో 32 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లను 60శాతం సబ్సిడీతో మహిళా సంఘాలకు అందచేయనున్నది. ఈ ఏడాది 4.56 లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తితో రూ. 7059.04 కోట్ల ఆదాయాన్ని సాధించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యరంగం కీలక పాత్ర పోషించింది. ఈ విజయాలతో మన రాష్ట్రం దేశంలో మత్స్యరంగంలో నూతన ఒరవడులను సృష్టించి అగ్రస్థానంలో నిలిచింది.

# బలవంతపు భూ సేకరణ చేస్తే ఊరుకోం

కొడంగల్: ఫార్మా కంపెనీ పేరుతో బలవంతపు భూసేకరణ చేస్తే ఊరుకునేది లేదని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, రోటి బండ తండా, పులిచర్ల కుంట తండా గ్రామాల్లో ఐద్వా రాష్ట్ర బృందం పర్యటించింది. ఫార్మా బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధిత మహిళలు తమ బాధలను ఐద్వా బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. రైతులు ప్రాణాలు పోయినా వారి భూములు ఇవ్వమని చెబుతున్నా ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేసి భూములు తీసుకోవాలని ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రభుత్వ దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఫార్మా కంపెనీ పేరుతో ప్రభుత్వం వేల ఎకరాల భూమిని సేకరిస్తోందని, దీని వల్ల భూమిని నమ్ముకుని బతుకుతున్న ప్రజలు ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడి చేశారని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. అధికారులపై దాడి చేశారనే నెపంతో రాత్రి సమయాల్లో కరెంటు తీసి, ఇంటర్‌నెట్ తొలగించి, తలుపులు పగలగొట్టి మహిళలను తాకరాని చోట తాకుతూ మగవాళ్లను అరెస్టు చేసి కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం భూములు తీసుకోదల్చుకుంటే గ్రామ సభలు నిర్వహించి వారి ఒప్పందం ప్రకారం తీసుకోవాలని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల సొంత భూమి అయితే 80 శాతం, ప్రభుత్వ భూమి అయితే 70 శాతం రైతులు ఒప్పుకుంటేనే కంపెనీ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం కావాలని



గుర్తుచేశారు. కానీ ఇక్కడ పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాంతం నుంచి ముఖ్యమంత్రి అయితే వారి బతుకులు మారుతాయని ఓట్లు వేసి గెలిపిస్తే వారి బతుకులనే బుగ్గిపాలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని బాధితులు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఇక్కడ రెండు పంటలు పండే భూములు ఉన్నాయని, వాటినే ఆధారపడి ఇక్కడి ప్రజలు బతుకుతున్నారని, ఆ భూమినే గుంజుకుంటే వారి బతుకు ఏమిటని ప్రశ్నించారు. లగచర్ల ఘటనలో అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీ కోసం రైతుల నుంచి భూములు తీసుకునే ఆలోచనను విరమించుకుంటునట్టు ప్రకటించా లని కోరారు. లేనిపక్షంలో ఫార్మా కంపెనీ రద్దయ్యే వరకూ రైతులకు ఐద్వా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఆశలత, జిల్లా కార్యదర్శి అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికే 'చర్చా వేదికలు'

**- అందులో వచ్చిన అంశాలతో ఓ పాలసీ తయారు చేస్తాం: రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి**

భూపాలపల్లి: విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకే విద్యా కమిషన్ జిల్లాల్లో చర్చా వేదికలు నిర్బహిస్తున్నట్టు రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి తెలిపారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని ఐడీఓసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర విద్యా విధానంపై ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర వర్గాల ప్రజలతో చర్చా, సూచనలు సలహాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా కమిషన్ పదవీ బాధ్యతలు చేపట్టి రెండు నెలలు అయిందని, ఇప్పటి వరకు దాదాపు 70 సమావేశాలు నిర్వహించినట్టు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, యూనివర్సిటీలు, కార్పొరేట్ స్కూల్స్, కాలేజీల్లో పర్యటిస్తూ టీచర్స్, లెక్చరర్స్, యూనివర్సిటీ ఫ్యాకల్టీలతోపాటు క్షేత్రస్థాయిలో పర్యటనలు కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నేడు విద్యారంగ పరిస్థితి దయనీయంగా ఉందని, గత పాలకులు చేసిన అరాచకాలతో విద్యా వ్యవస్థ దెబ్బతిన్నదని అన్నారు. విద్యావ్యవస్థపై దేశంలో ప్రతి 2,3 ఏండ్లకు చేసే సర్వేల్లో మన రాష్ట్రం 32 స్థానంలో ఉందని తెలిపారు. దీన్ని బట్టి రాష్ట్ర విద్యా వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కేరళ, ఢిల్లీ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పర్యటిస్తూ అక్కడి విద్యా విధానంపై స్టడీ చేసి ప్రభుత్వానికి పాలసీ అందజేయనున్నట్టు చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు ప్రతి



విద్యార్థికి నాణ్యమైన విద్యా బోధన, నైపుణ్యమైన శిక్షణ, ఉపాధి కల్పన కోసం విద్యలో నూతన సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ సంవత్సరం ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల ఉచిత యూనిఫామ్ అందించినట్టు చెప్పారు.

# 25న గిరిజనుల మహాధర్నా

హైదరాబాద్: వికారాబాద్ జిల్లా లగచర్ల బాధిత రైతులకు సంఘీభావంగా.. మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ గురువారం మహాధర్నా తలపెట్టింది. దీనికి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న రైతు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. మహబూబాబాద్‌లో పోలీసులు లాంగ్ మార్చ్ నిర్వహించారు. దీనిపై కేటీఆర్ స్పందించారు.'ఇప్పుడు అక్కడ ఎన్నికలు లేవు. మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి? అక్కడ గొడవలు ఏం జరగలేదు? మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు? అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతుంది? శాంతియుతంగా సభ నిర్వహించుకుంటామంటే అవకాశం కూడా ఇవ్వని దుస్థితి ఎందుకు వచ్చింది? ఇది ప్రజాపాలన ఎలా అవుతుంది? ఇది ముమ్మాటికీ నిర్బంధ పాలన, నిరంకుశ పాలన, కంచెల పాలన, కక్ష్యల పాలన, ఆంక్షల పాలన.. మొత్తంగా రాక్షస పాలన. ఖబర్దార్ రేవంత్. ఇది తెలంగాణ. ఎంత అణచివేస్తే అంత తిరుగుబాటు వస్తుంది' అని కేటీఆర్ ట్వీట్ చేశారు. మరోవైపు బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. మహబూబాబాద్ గిరిజన మహాధర్నాకు హైకోర్టు అనుమత ఇచ్చిందని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. ఈ నెల 25న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు గిరిజన మహా ధర్నా చేసుకోవచ్చని హైకోర్టు అనుమతి ఇచ్చినట్టువెల్లడించారు. అయితే.. బీఆర్ఎస్ మహాధర్నాపై కాంగ్రెస్ భగ్గుమంటోంది. ఎక్కడో వికారాబాద్‌లో ఘటన జరిగితే.. మహబూబాబాద్‌లో మహాధర్నా చేయడం ఏంటని ఎంపీ పోరిక బలరాం నాయక్ ప్రశ్నించారు.

ప్రశాంతంగా ఉన్న మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలోనే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. లగచర్ల ఘటనలో రైతులపై కేసులు నమోదు చేశారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఆ రైతులను వదిలేయాలని డిమాండ్ చేస్తోంది. లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు ప్లాన్ చేస్తోంది. ఓవైపు కేటీఆర్, మరోవైపు హరీష్ రావు వివిధ ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహిస్తూ.. లగచర్ల రైతులకు మద్దతు తెలుపుతున్నారు. సిద్ధిపేట, సంగారెడ్డిలో కూడా బీఆర్ఎస్ ధర్నాకు ప్లాన్ చేసింది.

# లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

**జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్**

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ప్రతి నెల రూ. 3000/-ల చొప్పున పెన్షన్లు మీడియా అకాడమి ద్వారా అందించడం జరుగుతున్నది. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025కు సంబంధించిన లైఫ్ సర్టిఫికేట్లను జిల్లా పౌరసంబంధాల కార్యాలయానికి తేది. 26.11.2024 లోపు అందజేయవలసిందిగా జిల్లా పౌరసంబంధాల అధికారి, పి.రాజేంద్రప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరం

**- గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు.**

**- ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల: జగిత్యాల లోనీ ప్రభుత్వ వైద్య కళాశాలలో మహిళల రక్షణ,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థిని, విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకరావలన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని,కలశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపినారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం,వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపినారు.విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు.ర్యాగింగ్ చేయడం నేరమని,ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి సమాచారం అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినిలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని,నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నాప్పుడే మరింత భద్రత కల్పించగలువుతామని, మహిళలు,విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ కు పిర్యాదు చేసినచో చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు ఎక్కువ అయ్యాయని వీటిపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ప్రిన్సిపాల్ సయ్యద్ సైఫుల్లా ఖాద్రి కళాశాల విద్యార్థిలు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో 24 మందికి రూ. కోటి 20 లక్షల గల్ఫ్ ఎక్స్ గ్రేషియా

**- సింగపూర్, ఉక్రెయిన్ మృతుల దరఖాస్తుల తిరస్కరణ**

**- అత్తా, కోడలు వివాదంతో ఒక దరఖాస్తు పెండింగ్**

**- విదేశీ సర్టిఫికెట్ల పరిశీలన కోసం మరికొన్ని పెండింగ్**

జగిత్యాల: ఎన్నో ఏళ్లుగా గల్ఫ్ కార్మికులు చేసిన పోరాటం ఫలించింది. సీఎం ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రేస్ ప్రభుత్వం స్పందించింది. గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మికులకు రూ.5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఆర్థిక సహాయం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 16న జీవో జారీ చేసింది. లాభోక్తుల ఎంపిక, చెల్లింపు కోసం అక్టోబర్ 7న మార్గదర్శకాల జీవో జారీ చేశారు. ఆర్థిక సహాయం కోసం మృతుల కుటుంబ సభ్యులు పెట్టుకున్న దరఖాస్తులను తహసీల్దార్ల ద్వారా పరిశీలన చేయించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. 24 మంది గల్ఫ్ మృతుల వారసులకు రూ.5 లక్షల చొప్పున రూ. కోటి 20 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరి చేశారు. త్వరలో ఎక్స్ గ్రేషియా మంజూరి పత్రాలు (ప్రొసీడింగ్స్) ను మృతుల కుటుంబాలకు అందజేస్తారు. ప్రభుత్వ ట్రెజరీ ద్వారా సొమ్మును లాభోక్తుల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేస్తారు. ఎండపల్లి మండలం కొత్తపేట కు చెందిన గోనె నరేందర్ సింగపూర్ లో, నడిపొట్టు సత్తయ్య ఉక్రెయిన్ లో మృతి చెందారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో లో ఉన్న గల్ఫ్ దేశాల జాబితాలో సింగపూర్, ఉక్రెయిన్ లు లేనందున వీరి దరఖాస్తులను తిరస్కరించారు. ఎక్స్ గ్రేషియా సొమ్మును పంచుకునే విషయంలో అత్తా, కోడలుకు (మృతుని తల్లికి, భార్యకు) ఏకాభిప్రాయం లేనందున ఒక ఒక దరఖాస్తు పెండింగ్ లో ఉంది. విదేశీ సర్టిఫికెట్ల పరిశీలన కోసం మరి కొన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి భరోసాగా నిలిచారని, గల్ఫ్ బాధితులకు కాంగ్రేస్ అభయహస్తం అందిస్తున్నదని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి అన్నారు. గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మికుల వారసులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# కార్పోరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

**రోగుల ఫైల్ షీట్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి: కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నూతనంగా తయారు చేసిన పేషంట్స్ ఫైల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ ల రిపోర్ట్స్, డిశ్చార్జ్ సమ్మరీ భద్రపర్చేందుకు నూతనంగా ఫైల్ లను తయారు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మన ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గత 4 నెలల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు , డెంటల్ శస్త్రచికిత్సలు, స్కానింగ్ సేవలు చిన్నపిల్లల వైద్యం ఔట్ పేషెంట్, ఇన్పేషెంట్ సేవలు, కంటి శస్త్ర చికిత్సలు, టీ - హబ్ ద్వారా 56 రకాల రక్త పరీక్షలు, ఇతర వైద్య చికిత్సలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఇన్ పేషెంట్ రోగుల రికార్డు నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఫైళ్లను తయారు చేసినందుకు సూపరింటెం డెంట్, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మరింత మెరుగైన వైద్య చికిత్సల అందించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు డాక్టర్ వాసు దేవరెడ్డి డాక్టర్ స్రవంతి ,డాక్టర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితులతో లైంగిక సంపర్కం ప్రమాదం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్**



మహబూబాబాద్:మహబూబాబాద్ పట్టణం లోని స్థానిక లయన్స్ క్లబ్ లో జరిగిన అన్ని శాఖల సమన్వయ సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అపరిచితు లతో లైంగిక సంపర్కం ప్రమాదమని తెలుపుతూ, పూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్ఐవి , సుఖ వ్యాధు లకు సంబంధించిన సేవలు అన్ని ఒకేచోట ఉచితంగా లభిస్తాయని, కన్సల్టేషన్ చికిత్స ఇతర సంబంధిత సేవలు కూడా ఉచితంగా అందుతాయని అన్నారు. హెచ్ఐవి లేదా సుఖవ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నవారు లేదా హెచ్ఐవి నెగటివ్ గా ఉన్నప్పటికీ హెచ్ఐవి లేదా లైంగిక సుఖ వ్యాధులు దారి తీసే ప్రమాదకర ప్రవర్తన పద్ధతులు పాటించేవారు ఈ వ్యాధుల బారిన పడకుండా నెగటివ్ గానే ఉండేందుకు అవసరమైన సేవలు అందించడమే సంపూర్ణ సురక్ష కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ , నియంత్రణ చట్టం ప్రకారము హెచ్ఐవి సోకిన లేదా ప్రభావితమైన వ్యక్తి పట్ల వివక్ష చూపడము లేదా తప్పుగా ప్రవర్తించడం చట్ట రీత్యా నేరమని ఒకవేళ ఎవరి తోనైనా అలా ప్రవర్తిస్తే ఆవ్యక్తికి కనీసము మూడు నెలల నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించ బడుతుందని దీంతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించ వచ్చునని లేదా రెండు శిక్షలు కూడా విధించ వచ్చునని ఆయన అన్నారు. అనంతరం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ఇప్పటి నుండి హెచ్ఐవి స్క్రీనింగ్ అవసరమైన వారికి చేయవలసి ఉంటుందని దాని కచ్చితత్వం కోసం సంపూర్ణ సురక్ష కేంద్రానికి తీసుకువచ్చి నిర్ధారించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నితీష్, ఏ ఆర్ టి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేందర్, డైక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుమతి, హెచ్ ఐవి ఎయిడ్స్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్ కౌన్సిలర్ రమేష్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సర్వోదయ యూత్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వై ఆర్ జీకే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, టీ హబ్ మేనేజర్ అనురాధ, జిల్లా టీవీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత అశోకు లింక్ వర్కర్లు ల్యాబ్ టెక్నీషియన్లు డయాలసిస్ సెంటర్ టెక్నీషియన్లు, గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవడమే లక్ష్యం

**అన్ని శాఖల సమాచారంతో నిపుణుల కమిటీ: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

**- గ్రేటర్ పరిధిలోని చెరువులు, నాలాల పునరుద్ధరణ, ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై సమావేశం**

- హాజరైన విశ్రాంత ఇంజినీరింగ్ అధికారులు, చిన్న నీటిపారుదల శాఖ అధికారులు, పలువురు పర్యావరణవేత్తలు, ప్రొఫెసర్లు



సిటీ: ''ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నిర్మాణాలన్నీ కూల్చివేసి చెరువులు పరిరక్షించడం హైడ్రా ఉద్దేశం కాదు.. చెరువుల్లోకి కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవడమే లక్ష్యం'' అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. రాజధానిలోని జలవనరుల పరిరక్షణ కోసం 'నగర చెరువులు, నాలాల పునరుద్ధరణ, ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్), సరిహద్దులు నిర్ధారణ' అనే అంశంపై హైడ్రా కమిషనర్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ బుద్ధభవన్‌లోని తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. విశ్రాంత ఇంజినీరింగ్ అధికారులు, చిన్న నీటిపారుదల శాఖ అధికారులు, పలువురు పర్యావరణ వేత్తలు, ప్రొఫెసర్లు హాజరయ్యారు. చెరువుల ఏర్పాటు, పట్టా, శిఖం భూములు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువుల విస్తీర్ణం, హెచ్ఎండీఏల మ్యాప్‌లు, విలేజ్ మ్యాప్‌లపై చర్చించారు. నగర పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ మాట్లాడుతూ.. 'హైడ్రా బృందం ఇటీవల కర్ణాటకలో పర్యటించి వచ్చిందని, కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులతో భేటీ అయిందని వివరించారు. ఇక్కడ అమలులో ఉన్న విధానాలను చూసి ఆశ్చర్యపోయామని, అక్కడ చెరువుల్లో పట్టా భూమి అంటూ ఉండదని తెలిపారు. మీ దగ్గర చెరువుల్లో ప్రయివేటు భూమి ఎందుకు ఉంది? అని అక్కడి అధికారులు ప్రశ్నించారన్నారు. ఎఫ్‌టీఎల్‌కు బదులుగా అక్కడ వాళ్లు మ్యాగ్జిమం వాటర్ లెవల్ (ఎండబ్ల్యూఎల్) పరిగణలోకి తీసుకుంటారన్నారు. ప్రస్తుతం ఉన్న చెరువులను కాపాడటానికే హైడ్రా పని చేస్తుందని, కొత్తగా వచ్చే నిర్మాణాలపై మాత్రమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అమీన్‌పూర్ పెద్దచెరువుతో పాటు మరికొన్నింటి విషయంలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల శాస్త్రీయ నిర్ధారణ కష్టసాధ్యంగా మారిందన్నారు. చెరువులో నీటి విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లు, విలేజ్ మ్యాప్‌లను కూడా పరిగణలోకి తీసుకుంటున్నామని, ఎవరి లెక్కలు వారివి కాకుండా అన్ని శాఖల సమాచారంతో నిపుణుల కమిటీని వేసి చెరువుల హద్దులు నిర్ణయిస్తామని చెప్పారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పట్టించుకోకుండా, సర్వే నెంబర్లను మార్చేసి నిర్మించిన కట్టడాలనే కూల్చేశామన్నారు.

అక్రమ నిర్మాణాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, ఎఫ్‌టీఎల్ నిర్ధారించాక చెరువుల్లో ఏదైనా అక్రమ నిర్మాణం చేపడితే తమకు అలర్ట్ వస్తుందన్నారు. చెరువులు ఆక్రమణలకు గురికాకుండా స్థానికుల నిఘా పెడుతున్నామని, ఇకపై ఆక్రమణలు జరగకుండా అడ్డుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. శిఖం భూముల్లో ఎలాంటి నిర్మాణాలూ చేయకూడదని, బతుకమ్మ కుంటలో ప్రస్తుతం మిగిలిన ల్యాండ్‌లోనే చెరువును డెవలప్ చేస్తున్నామని, అయితే కొందరు కోర్టుకు వెళ్లి స్టేటస్ కో ఆర్డర్ తీసుకొచ్చారని అన్నారు. కోర్టులో కౌంటర్ వేసి, ఆర్డర్ వెకేట్ చేయించి త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. ఈ సందర్భంగా పర్యావరణవేత్తలు, రిటైర్డ్ ఇంజినీర్లు మాట్లాడారు.

# ఉనికి కోసమే ఆదివాసీలపై మావోయిస్టుల అఘాత్యాలు

**- మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న మావోయిస్టులు**

**- జిల్లా ఎస్.పి. డా. శబరిష్**

ములుగు: సిపిఐ మావోయిస్టులు ఇంకా కాలం చెల్లిన సిద్ధాంతలతో తెలంగాణలో తాము కోల్పోయిన ఉనికిని చాటుకోవడానికి గత కొద్ది కాలం నుండి ఛత్తీస్ గడ్ మరియు ములుగు జిల్లా సరిహద్దుగా ఉన్నటువంటి కర్రె గుట్ట అటవీ ప్రాంతాన్ని గెరిల్లా బేస్ గా మార్చే ప్రయత్నంలో భాగంగానే వరుస అఘాయిత్యాలకూ పాల్పడుతు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. ములుగు జిల్లా వాజెడు మండలం మారు మూల అటవీ గ్రామమైన పెనుగొలులో కనీస వసతులు లేకున్నా అటవీ మార్గంలో రోజుకు 18 కిలోమీటర్లు నడిచి పట్టుదలతో చదివి గ్రామ పంచాయతీ కార్యదర్శి గా ఎన్నికై తన విధులను నిర్వహిస్తున్న యువ ఆదివాసీ విద్యావంతుడైన ఉయిక రమేష్ ని మావోయిస్టు పార్టీకి సహకరించడం లేదని మరియు అదే విధంగా అటవీ ఉత్పత్తుల సేకరణ మీద ఆధారపడి జీవనం కొనసాగించే ఉయిక అర్జున్ ను మావోయిస్టు పార్టీలో చేరమని మావోయిస్టులు ఒత్తిడికి గురిచేయగా, తన స్వగ్రామం పెనుగొలు వదిలి పెనుగొలు కాలనీ కి వచ్చి కూలి పనులు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. విరిద్దరూ మావోయిస్టుల వేధింపులతో స్వగ్రామం పెనుగొలు వదిలి, పెనుగొలు కాలనీ లో ఉంటున్నా, కేవలం పార్టీకి సహకరించడం లేదనే కారణంతో పోలీస్ ఇన్ఫార్మర్ ముద్ర వేసి నిన్న అర్ధరాత్రి మావోయిస్ట్ లు పదునైన ఆయుధాలతో దాడి చేసి అత్యంత పాశవికంగా హత్యచేసారని అన్నారు. ములుగు జిల్లాలో ఆదివాసీలు తమ జీవనోపాధి కోసం అటవీ ఉత్పత్తులు సేకరిస్తూ పశువులను అడవులలో మేపుతూ జీవనం కొనసాగిస్తుంటారు అలాంటి ఆదివాసి ప్రజల స్వేచ్ఛగా జీవించే నైతిక హక్కులను కాలరస్తు వారు అడవులలోకి వెళ్లకుండా మందుపాతరలు అమర్చి వారి ప్రాణాలను బలిగొంటున్నారు. దీనిలో భాగంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల యేసు కట్టెలు కొట్టుకొని జీవనం సాగించేవాడు, మావోయిస్ట్ లు ఆదివాసీ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో అమర్చిన మందు పాతర పేలి దుర్మరణం చెందాడు. బేధం గుట్టపై దైవ దర్శనం కోసం వెళ్తున్న భక్తురాలు డర్రా సునీత అను మహిళ కాలి నడక బాటలో అమర్చిన మందు పాతర పేలి తీవ్ర గాయాల అయ్యి వికలాంగురాలిగా మారింది. ములుగు జిల్లా పోలీసులు బీడీ టీం బృందలతో కర్రేగుట్ట పై అమర్చిన ప్రేషర్ మైన్స్ ని తొలగించడం జరిగింది. వాటిని అమర్చిన వెంకటాపురం ? వాజెడు ఏరియా దళ డిప్యూటీ కమాండర్ రీత తో పాటు కొంత మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడం జరిగింది. మారుమూల అటవీ గ్రామంలో నివసిస్తూ కనీస వసతులు లేకున్నా పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి చుట్టూ పక్కల గ్రామాల యువతకు ఆదర్శంగా నిలిచిన ఉయిక రమేష్ మావోయిస్టు పార్టీ కి సహకరించడం లేదనే దురుద్దేశంతో పోలీస్ ఇన్ఫార్మర్ ముద్ర వేసి దారుణంగా హత్య చేసారని అన్నారు. ఆదివాసీల హక్కులను హరిస్తూ వారిపై జరుగుతున్న వరుస సంఘటనలపై పౌర హక్కుల సంఘాలు వెంటనే స్పందించాలి అని ఎస్పీ తెలియజేశారు. మావోయిస్టులు అమాయక ఆదివాసి ప్రజలకు రోడ్లు, విద్య, వైద్యం ప్రభుత్వ ఫలాలను అందకుండా చేస్తూ, ఇలా అమాయక ఆదివాసీ ప్రజల మీద పోలీస్ ఇన్ ఫార్మర్ అనే ముద్ర మోపి హత్యలు చేస్తూ, గ్రామ సమీప అడవులలో, కాలి బాట లలో మందుపాతరలు అమర్చి ఆదివాసీలు మరియు వారి పెంపుడు జంతువుల ప్రాణాలను బలిగొంటూ తద్వారా తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు మావోయిస్టుల దుశ్చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు ఆదివాసీ ప్రజల హక్కుల రక్షణకై మరింతగా కృషిచేస్తామని అయన అన్నారు.

# బీఎస్ఎన్ఎల్ వైపు ప్రజల చూపు

ముంబై: టారిఫ్‌లను ఖరీదైనవిగా మార్చిన తర్వాత టెలికాం కంపెనీలు నిరంతరం ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా సెప్టెంబర్ నెల చందాదారుల డేటాను విడుదల చేసింది. ట్రాయ్ విడుదల చేసిన డేటాను చూస్తుంటే, జియో, ఎయిర్ టెల్, ఐడియా కంపెనీల పరిస్థితి చాలా దారుణంగా ఉందని స్పష్టమవుతోంది. మరోవైపు ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ లాభపడుతోంది. సెప్టెంబరు నెలలో టెలికాం కంపెనీలు కోటి మందికి పైగా సబ్‌స్క్రైబర్‌లను కోల్పోయినట్లు తెలుస్తోంది.సెప్టెంబర్ నెలలో భారతీ ఎయిర్‌టెల్ 14 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోగా, వోడాఫోన్ ఐడియా 15 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల కంటే ముఖేష్ అంబానీకి చెందిన టెలికాం కంపెనీ రిలయన్స్ జియో భారీ నష్టాలను చవిచూసింది. సెప్టెంబర్ నెలలో జియో దాదాపు 79 లక్షల మంది సబ్‌స్క్రైబర్‌లను కోల్పోయింది. అంటే ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాతో పోలిస్తే జియో పరిస్థితి మరింత దారుణంగా మారిందని తెలిసిపోతుంది. రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ మళ్లీ ప్రజల విశ్వాసాన్ని పొందాలంటే, కంపెనీ తన వ్యూహాన్ని కొంచెం మార్చుకోవాలి. టారిఫ్ పెంపు కారణంగా కోపంతో ఉన్న వినియోగదారులు బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నారు. ఎందుకంటే బీఎస్ఎన్ఎల్ ప్లాన్‌లు చాలా చౌకగా ఉంటాయి. దీని నుండి జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా వినియోగ దారులను మళ్లీ నెట్‌వర్క్‌కి కనెక్ట్ చేయవలసి వస్తే, ప్లాన్‌లను చౌకగా చేయవలసి ఉంటుందని స్పష్టమవుతుంది. లేదంటే వినియోగదారులు తక్కువ ధరకు ప్లాన్‌లను అందించాల్సి ఉంటుంది.ఒకప్పుడు అందరూ ప్రైవేట్ కంపెనీలతో సహవాసం చేసేవారు. కానీ టారిఫ్‌ల పెంపు తర్వాత ఆట మొత్తం మారిపోయింది. ఒకవైపు టారిఫ్ పెంపును ప్రకటించగా, మరోవైపు కంపెనీ టారిఫ్‌లను పెంచదని స్పష్టం చేసింది. క్రమంగా ప్రజలు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌కి కనెక్ట్ అవ్వడానికి ఇదే కారణం. సబ్‌స్క్రైబర్‌లను కోల్పోయే బదులు బీఎస్ఎన్ఎల్ సెప్టెంబరులో 8 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్‌లను నెట్‌వర్క్‌లోకి చేర్చుకుంది. దీంతో బీఎస్ఎన్ఎల్‌కు మంచి రోజులు వస్తున్నాయి. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్‌ను కొన్ని ప్రాంతాల్లో ఉంది. పూర్తి స్థాయిలో తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయి. అంతేకాకుండా 5జీ నెట్‌వర్క్‌ను కూడా త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వేగంగా పనులు కొనసాగుతున్నాయి.

# ప్రీ లాంచింగ్ పేరిట భారీ మోసం

**600 మంది నుండి సుమారు 100 కోట్లు వసూలు**

**సైబర్ క్రైమ్ లో ఆర్జే వెంచర్స్ బాధితుల ఫిర్యాదు**

హైదరాబాద్: ఆర్జే వెంచర్స్ సంస్థలో పెట్టుబడులు పెట్టిన వారు పోలీసులకు పిర్యాదు చేసారు. ప్రీ లాంచింగ్ పేరిట భారీ మోసం చేసారని ఆరోపించారు. నారాయణ్ ఖేడ్ , ఘట్కేసర్ , పఠాన్ చెర్వు కర్తనూర్ ప్రాంతాలలో అపార్ట్మెంట్ , ఫార్మ్ ల్యాండ్ పేరిట ఆర్జే వెంచర్స్ ప్రముఖులతో ప్రకటనలు చేశారు. 2020 లో తాము నమ్మి ఒక్కొక్కరం 20 లక్షల నుండి 50 లక్షల వరకు కట్టామని అన్నారు. నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. వెంచర్ ఎండి భాస్కర్ గుప్త , డైరెక్టర్ సుధారాణి మాటలు నమ్మి సుమారు 600 మంది డబ్బులు కట్టామని అన్నారు. తాము ఎన్నిసార్లు అడిగిన నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. గట్టిగా అడిగితే చెక్కులు ఇచ్చారు... కానీ అవి కూడా బౌన్స్ అయ్యాయి. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాము... ఆర్జే వెంచర్స్ ఆస్తులు అమ్మి తమకు న్యాయం చేయాలని కోరుతున్నామని అన్నారు.

# మహిళా సాధికారతకు వీ-హబ్ తోడ్పాటు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి: జిల్లాలోని మహిళల సాధికారత సాధన కోసం వీ-హబ్ తోడ్పాటు అందిస్తుందని, దీనిని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్త లుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వీ- హబ్ ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణా శ్రీ తో కలిసి సమావేశమయ్యారు. మహిళ సంఘాల చే ఏర్పాటు చేసే చిన్న, కుటీర పరిశ్రమలు, వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం, లాభసాటిగా మహిళలు వ్యాపారం చేయడానికి అవసరమైన శిక్షణ తదితర అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రసక్తి మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం



కల్పించేందుకు ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వీ-హబ్ ప్రతినిధులు అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, మన జిల్లాలో మహిళా సాధికారత దిశగా మనమంతా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీ-హబ్ ప్రతినిధులు సీతా, జహీద్ అక్తర్ షేక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో రెచ్చిపోయిన మావోయిస్టులు

వరంగల్: వరంగల్ జిల్లాలో మరోసారి దారుణం జరిగింది. ఉనికిని చాటుకోవడానికి కష్టపడుతున్న మావోయిస్టులు ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దర్ని హతమార్చారు. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. ఇన్ఫార్మర్ నేపంతో పంచాయితీ కార్యదర్శితో పాటు ఆయన తమ్ముడిని మావోయిస్టులు అర్ధరాత్రి హత్య చేశారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు కాలనీలో పంచాయతి కార్యదర్శి ఉయిక రమేష్, తమ్ముడు ఉయిక అర్జున్‌ను మావోయిస్టులు హత్య చేశారు. మావోయిస్టుల సమాచారాన్ని పోలీసు లకు అందిస్తున్నారన్న అనుమానంతో అర్ధరాత్రి అన్నదమ్ములను నరికి చంపారు. ఉయిక రమేష్, ఉయిక అర్జున్‌ను హత్య చేసిన చోట మావోయిస్టులు లేఖ వదిలి వెళ్ళారు. అన్నదమ్ముల హత్యతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున కూంబింగ్ ఆపరేషన్ చేస్తున్నా యి. నిఘా కూడా పెంచాయి. ఇలాంటి టైంలో మావోయిస్టులు ఇద్దర్నీ హత్య చేయడం సంచలనంగా మారింది. సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర నిర్బంధం కొనసాగుతున్నప్పటికీ గ్రామంలోకి వచ్చిన మావోయిస్టులు ఇద్దరిని హత్య చేసి వెళ్లిపోవడం అందర్నీ ఆందోళనకు గురి చేస్తోంది. దీన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ఘటనపై విచారణ వేగవంతం చేశారు. పోలీస్ ఇన్ ఫార్మర్లుగా మారిన రమేష్, అర్జున్ వారికి తమ పార్టీకి సంబంధించిన మాచారం అందిస్తున్నారని లేఖ పేర్కొన్నారు మావోయిస్టులు. గ్రామంలో ఉంటూ పార్టీ కార్యక్రమాలను, లీడర్ల కదలికలను వారి అనుచరుల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని అన్నారు. సేకరించిన విషయాలను మండల సెంటరకు వెళ్ళే పోలీసులకు అందిస్తున్నారని లేఖలో ప్రస్తావించారు. కంట్రోల్‌లోకి వెళ్లి పనిచేస్తూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న గ్రామాలు సమాచాం సేకరిస్తున్నారట. లంకపిల్ల, ఉన్నప్ప, ఊట్ల, శ్యాను లదొడ్డి, వాయిపేట గ్రామాలతోపాటు చుట్టు పక్క గ్రామాల బంధువులు, స్నేహితుల ద్వారా సమాచారం సేకరించి పోలీసులకు చేరవేస్తున్నారని లేఖలో వివరించారు. మావోయిస్టులపై కొన్ని దాడులకు ఈ సమాచారం కారణమైందని అన్నారు. ఆ తరువాత రమేష్‌కు ఉద్యోగం వచ్చి వాజేడు మండలంలో ఉంటున్నాడని. షికారు, చేపల వేట, పశువుల మేపడం పేరుతో అడవిలోకి వెళ్లి సమాచారం సేకరిస్తూ పోలీసులకు చెప్పుతున్నా డని తెలిపారు. పెనుగోలు గ్రామస్థులు గుట్టపైన ఉండొద్దని ఒత్తిడి చేసే దింపారని ప్రస్తావించారు. పద్దతి మార్చుకోవాలని హెచ్చరించినా వినలేదని అందుకే రమేష్‌ను హత్య చేశామన్నారు. వెంకటాపురం, వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరుతో ఈ లేఖ విడుదల చేశారు.

# తెలంగాణ వ్యాప్తంగా తర్వలో స్పెషల్ పోలీస్ స్టేషన్లు

## డ్రగ్స్ గంజాయి కట్టడికే నార్కొటిక్స్ పీఎస్.

.హైదరాబాద్: రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయిని కట్టడి చేసేందుకు నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్స్ అందుబాటులోకి రానున్నాయి. లా అండ్ ఆర్డర్ సైబర్ క్రైమ్ పీఎస్‌ల తరహాలోనే డ్రగ్స్ సహా ఇతర మాదకద్రవ్యాల కేసులను దర్యాప్తు చేయనున్నాయి. టీజీ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో డైరెక్టర్ పర్యవేక్షణలో నార్కొటిక్స్ పీఎస్‌లు పనిచేయనున్నాయి. ఇందులో భాగంగా వరంగల్ నార్కొటిక్స్ పీఎస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్లు సహా జిల్లాల్లోని అన్ని యూనిట్స్ లో నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్స్ ఏర్పాటు చేస్తున్నారు. కేసులు నమోదు చేయడంతో పాటు నిందితుల అరెస్ట్, గంజాయి, డ్రగ్స్ రవాణాకు అడ్డకట్ట వేసేందుకు ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించనున్నారు. నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్స్‌లో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద నమోదయ్యే కేసులను దర్యాప్తు చేస్తారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కేసులు నార్కొటిక్స్ పీఎస్‌లకే స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు రిజిస్టర్ చేసే కేసులను కూడా నార్కొటిక్స్ పీఎస్‌కు బదిలీ చేస్తారు. ప్రతి పీఎస్‌కు డీఎస్పీ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు. లా అండ్ ఆర్డర్ పీఎస్‌లలో పనిచేస్తున్న సిబ్బందిని డిప్యూటేషన్‌పై నియమించనున్నారు. ఈ ప్రక్రియను ఇప్పటికే టీ న్యాబ్ ప్రారంభించింది. డ్రగ్స్, గంజాయి కేసుల దర్యాప్తులో ఉత్తమ పనితీరును కనబరిన పోలీస్ సిబ్బందిని నార్కొటిక్స్ పీఎస్‌లలో నియమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ప్రస్తుతానికి హైదరాబాద్ నార్కొటిక్ పీఎస్ కోసం నాంపల్లిలోని హైదరాబాద్ పాత కలేక్టరేట్‌లో, సైబరాబాద్ నార్కొటిక్స్ పీఎస్ కోసం హాఫీజ్‌పేట, రాచకొండ నార్కొటిక్స్ పీఎస్ సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేయనున్నారు. లా అండ్ ఆర్డర్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్స్‌లో నమోదు అయ్యే కేసులను నార్కొటిక్స్ పీఎస్ సిబ్బంది దర్యాప్తు చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఏడు జిల్లాల్లో వెదర్ అలెర్ట్

హైదరాబాద్: తెలంగాణలో గజ గజ మొదలైంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతున్నాయి. మంచు ఎక్కువగా కురుస్తోంది. దీంతో సాయంత్రం 5 గంటల నుంచే చలి మొదవుతుంది. ఉదయం 9 గంటల వరకూ వణికిస్తోంది తెలంగాణపై చలి పులి పంజా విసురుతోంది. ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా తక్కువగా నమోదవుతున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. గడిచిన నాలుగు రోజులుగా చలి తీవ్రత పెరుగుతోంది. రాష్ట్రంలోని కొన్ని చోట్ల 10 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం(నవంబర్ 20న) రాష్ట్రంలో అత్యల్పంగా సిర్పూర్‌లో 10.5 డిగ్రీల సెల్సియస్, పొచ్చెరలో 11.8. కుంటాలలో 12.6, ర్యాలీలో 13.1 డిగ్రీల సెల్సియస్ చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నవంబర్‌లోనే ఇంత తక్కువగా నమోదవడం ఇదే మొదటిసారని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో వాతావరణ శాఖ కూడా అలర్ట్ జారీ చేసింది. కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలకు దిగువన నమోదవుతుండడంతో వాతావరణ శాఖ రాష్ట్రంలోని ఆరు జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. మంచిర్యాల, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని తెలిపింది. ఈ జిల్లాల ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇక హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో 15 డిగ్రీలకు దిగువన ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. చలి వణికిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని చిరు వ్యాపారులు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు ఉదయమే వాహనాలు నడిపే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొగ మంచు కారణంగా రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున వృద్ధులు, పిల్లలు, చిరు వ్యాపారులు, పారిశుధ్య కార్మికులు, తెల్లవారుజామునే వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాబోయే వారం రోజులు వాతావరణం పొడిగానే ఉంటుందని తెలిపారు. చలిగాలులు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం హెల్త్ అడ్వయిజరీ కూడా జారీ చేసింది. చలి నుంచి రక్షించుకోకపోతే హైపోథెర్మియా, చర్మం లోపలి కణజాలం గడ్డకట్టి గాయాలు కావడం, పెర్నియా, ఇమ్మర్షన్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. చలి తీవ్రత నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులు, గర్భిణులు, బాలింతలు, మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. వేడి వేడి ఆహారం తీసుకోవాలని, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలు ధరించాలని తెలిపింది.

డాక్టర్ల సూచనలు

? తీవ్రమైన చలితో హైపోథెర్మియాతో పాటు ఇమ్మర్షన్, పెర్నియో వంటి వ్యాధులు వచ్చే అవకాశముంది. సరిపడా నీరు, పౌష్టికాహారం తీసుకోవాలి..

? గర్భిణిలు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులు ఉన్నవారు ప్రస్తుత సీజన్ లో అతి జాగ్రత్తగా ఉండాలని వైద్యారోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసింది.

? జలుబు, ఫ్లూ, ముక్కు నుంచి నీళ్లు కారటం వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. విటమిన్ సీ ఉండే ఆహారాలను అధికంగా తీసుకోవాలి.

? చలి తీవ్రత దృష్ట్యా ఇంట్లో కర్రలు కాల్చడం వంటి చేయవద్దని హెచ్చరించింది. దీని వల్ల కార్బన్ మోనాక్సైడ్ ప్రభావంతో అనారోగ్య సమస్యలు వస్తాయి.

తెలంగాణలో చలి తీవ్రత పెరుగుతోంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నాయి. రానున్న రోజుల్లో మరింత తగ్గే అవకాశముంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. కోల్డ్ వేవ్ నేపథ్యంలో పబ్లిక్ హెల్త్ అడ్వైజరీ జారీ చేశారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రియల్ బూమ్ మాములుగా లేదుగా

హైదరాబాద్: హైదరాబాద్‌కు ప్రపంచ వ్యాప్తంగా బ్రాండ్ ఇమేజీ ఉందన్న విషయం తెలిసిందే. అదే బ్రాండ్ మరోసారి రుజువైంది. దేశంలో ఎక్కడా లేని విధంగా.. ఎవరూ ఊహించనంతగా హైదరాబాద్ మరో ఖ్యాతి సాధించింది. ఎవరూ ఊహించని విధంగా హైదరాబాద్‌లో రియల్ బూమ్ ఇక్కడే ఉందని వివిధ సర్వేలు వెల్లడించాయి. మరోవైపు.. ఇక్కడ జరుగుతున్న రిజిస్ట్రేషన్లను చూస్తే కూడా అదే అర్థం అవుతోంది. తాజాగా.. నైట్ ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్‌లోనూ అదే వెల్లడైంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఏ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నదో చూడచ్చు. బయట జరుగుతున్న ప్రచారానికి, జరుగుతున్న రిజిస్ట్రేషన్లకు లింకు లేకుండా ఉంది. అంతలా టాప్ ట్రెండింగ్‌లో రియల్ బూమ్ ఉంది. హైదరాబాద్‌లో రిజిస్ట్రేషన్లు పడిపోతున్నాయి.. రియల్ బూమ్ పూర్తిగా ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టివేయబడిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. అయితే.. వాటన్నిటికీ ఈ సర్వేలే సమాధానాలు చెప్పాయి. హైదరాబాద్ బ్రాండ్ తగ్గించాలని చూసినా.. తగ్గుతోందని ప్రచారం చేసినా అది ఏ మాత్రం సాధ్యపడలేదు. రియల్ ఎస్టేట్ రంగం దేశవ్యాప్తంగా కాస్త డౌన్ ట్రెండ్ కనిపిస్తోంది. కానీ.. భాగ్యనగరంలో మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా రియల్ బూమ్ పెరుగుతూనే ఉంది. తాజాగా.. నైట్ ఫ్రాంక్ ఇండియా ప్రైమ్ సిటీ ఇండెక్స్ రిపోర్టు ప్రకారం దేశంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న నగరాల్లో హైదరాబాద్ నంబర్ స్థానంలో నిలిచింది. దేశంలోని ఆరు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ టాప్ ప్లేసులో నిలిచింది. రెండో స్థానంలో బెంగళూరులో నిలిచింది. ఆ తరువాత ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, చెన్నై నగరాలు ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పన, స్థిరాస్తి రంగం విస్తరణ, ప్రభుత్వ విధానాల పరిపాలన, జనాభా పెరుగుదల వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ సర్వే విశ్లేషించింది. హైదరాబాద్ సిటీలో రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ ఏటా పది శాతం వృద్ధి కనబరుస్తూ వస్తున్నదని రిపోర్ట్‌లో పేర్కొంది2023లో హైదరాబాద్ రెసిడెన్షియల్ రంగంలో రియల్ ఎస్టేట్ 11 శాతం వృద్ధి సాధించింది. పెట్టుబడిదారులు, వినియోగదారులు హైదరాబాద్‌లో స్థిరాస్తులు కొనేందుకు ఆసక్తి చూపుతున్నారని వెల్లడించింది. బ్రాడ్ రోడ్లు, అండర్ పాస్‌లు, రింగ్ రోడ్లు, మెట్రో విస్తరణ కారణంగా రవాణా సదుపాయాలు నగరానికి నలువైపులా ఉన్నాయి. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. ఇవి కాస్త నగర విస్తరణకు, స్థిరాస్తి రంగ వృద్ధికి యూజ్ అయినట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. నగరంలో మెట్రో ద్వారా గంటలోనే గమ్యస్థానానికి చేరుకునే వెసులుబాటు కలిగింది. దీంతో నగరం విస్తరించేందుకు కారణంగా నిలిచింది. ఐటీతోపాటు ఫార్మాసుటికల్స్, బయో టెక్నాలజీ రంగాలు కూడా విస్తరిస్తుండడం మరింత అడ్వాంటేజీగా మారాయి. వీటి కారణంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి స్థిరాస్తి రంగానికి డిమాండ్ ఏర్పడింది. సంస్థలు ఇచ్చే రిపోర్టుతో పాటే జనవరి నుంచి ఆగస్టు మధ్య జరిగిన రిజిస్ట్రేషన్ల సంఖ్య చూసినా ఇదే అర్థం అవుతోంది. ఆగస్టులో హైదరాబాద్ సిటీలో 6,439 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటి విలువ రూ.4,043 కోట్లు. గతేడాదితో పోలిస్తే 17 శాతం విలువ పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలల్లో 54,483 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే 18 శాతం పెరిగాయి. ఈ లెక్కల ప్రకారం చూసినా హైదరాబాద్ నగరంలో రియల్ వ్యాపారం జోరు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్‌తోపాటే రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి ఏరియాల్లో రియల్ వ్యాపారం జోరు ఏమాత్రం తగ్గలేదు.

# వరిని కాల్చొద్దు...

మెదక్: వరి కోతల తర్వాత రైతులు వరి కొయ్యలను తగలబెడుతున్నారు. అయితే.. దీని ద్వారా రైతులకు నష్టం జరుగుతోందని.. పర్యావరణంలో కాలుష్యం పెరుగుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అటు ప్రభుత్వం కూడా వరి కొయ్యలు తగలబెట్టొద్దని అన్నదాతలకు సూచిస్తోంది. రైతులు వరి పంటను కోసిన తర్వాత కొయ్యలను కాలబెడితున్నారు. దీంతో భూమిలో ఉన్న కోట్ల సూక్ష్మజీవులు నశించిపోతాయని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి వివరించారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ రైతు నేస్తం కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. చాలామంది రైతులు వరి పంట కోసిన తర్వాత మొదళ్లను కలబెడుతున్నారు. దీనివలన అనేక అనర్థాలు జరుగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. వరికొయ్యలను తగులబెట్టడం ద్వారా నేలకు మేలు చేసే క్రిమికీటకాలు కాలిపోయి నశిస్తాయని చెప్పారు. భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు కలుగుతున్నాయని వివరించారు. మట్టిలోని సూక్ష్మజీవులు దెబ్బతింటాయని, నీటి నిల్వ తగ్గుతుందన్నారువరి కొయ్యల మొదళ్లలో ఉన్న సూక్ష్మజీవులు భూమిని సారవంతం చేయుటలో తోడ్పడతాయని ప్రభాకర్ రెడ్డి వివరించారు. మొక్కలకు అన్ని రకాల పోషక పదార్థాలు అందించడంలో సహకరిస్తాయని చెప్పారు. భూమిని గుల్లగా మార్చి.. నీరు, గాలిని పట్టి ఉంచి మొక్కలకు అందిస్తాయన్నారు. మొక్కల వ్యర్థాలు, సేంద్రియ పదార్థాలు భూమిలో కుళ్లి పోవడానికి సూక్ష్మజీవులు సహకరిస్తాయన్నారు. రసాయన ఎరువులు భూమిలో వేసినప్పుడు అవి మొక్కలు తీసుకునే రూపంలో మార్చునకు తోడ్పడతాయన్నారు. ఈ సూక్ష్మజీవులు పంటపై చీడ పురుగులు రాకుండా కాపాడుతాయని చెప్పారు...రైతులు ఈ వరి కొయ్యలను భూమిలో కలియబెట్టి మురిగేటట్లు చేస్తే.. అది పొలానికి మంచి ఎరువుగా పనిచేస్తుందని ప్రభాకర్ రెడ్డి వివరించారు. మరల వేసుకునే పంట అధికంగా పండే అవకాశం ఉందన్నారు. మాములుగా పంట అధికంగా పండాలంటే రైతులు పంట కోసిన తర్వాత పశువుల ఎరువు, కోళ్ల ఎరువు కానీ పోస్తుంటారు. అలాకాకుండా ఈ వరి కొయ్యలనే మురగబెడితే మంచి సేంద్రియ ఎరువుగా పనిచేస్తుందన్నారు. రైతులు అలాగే కొయ్యలను కాలబెట్టుకుంటూ పోతే వ్యవసాయం పాతిక సంవత్సరాలు వెనక్కి పోవడమే కాకుండా.. చివరికి పంటలు పండించడానికి పనికిరాకుండా పోతాయన్నారుఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయడం వలన రైతులు అధిక లాభాలు పొందవచ్చని.. ఉద్యాన శాఖ అధికారి రమేష్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని హబ్సీపూర్ గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ.. నీటి వసతులున్న వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. ఫామాయిల్ సాగుకు ఇతర పంటతో పోల్చితే తక్కువ పెట్టుబడి అవసరమవుతుందని రమేష్ వివరించారు. ఫామాయిల్ సాగు చేసే రైతులు మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటల ద్వారా ఆదాయం సమకూర్చుకోవచ్చన్నారు. ఈ పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండకపోవడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి.. ఆదాయం పెరుగుతుందన్నారు. ఫామాయిల్ పంటకు కచ్చితమైన మార్కెట్ సదుపాయం ఉండడం వలన నీటి సదుపాయం కలిగిన రైతులు ఈ పంట సాగుకు ఆసక్తి చూపాలని సూచించారు.

# ఏటా పెరుగుతున్న రిటైర్మెంట్ భారం

## ఉద్యోగ వయస్సు పెంచే యోచన

హైదరాబాద్: ఆరు గ్యారెంటీల అమలు..సంక్షేమ పథకాలు..అప్పులకు వడ్డీలు-ఇన్‌స్టాల్ మెంట్స్.. ఇలా తలకు మించిన భారంతో అసలే ఆర్థిక కష్టాల్లో ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి ఇప్పుడు టెన్షన్ వచ్చి పడిందట. ఉద్యోగుల రిటైర్మెంట్ టాపిక్ రేవంత్ సర్కార్‌ను కలవర పెడుతోందట. ఈ ఏడాది చివరకు రిటైర్ అవుతున్న 8 వేల మంది ఉద్యోగులతో పాటు వచ్చే ఐదేళ్లలో రిటైరవుతున్న 44 వేల మంది ఉద్యోగులకు బెనిఫిట్స్ ఎలా చెల్లించాలన్న ఆలోచనలో పడింది కాంగ్రెస్ సర్కార్. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల ఏజ్ లిమిట్ 58 నుంచి 61 ఏళ్లకు పెంచారు. వాళ్ల రిటైర్‌మెంట్ గడువు ఈ సర్కార్ హయాంలో ముగుస్తుంది. దీంతో ఒక్కసారిగా రిటైర్ అవుతున్న ఉద్యోగుల భారం రేవంత్ సర్కార్‌పై పడుతుందని అంటున్నారుపదవీ విరమణ తర్వాత ప్రభుత్వ ఉద్యోగికి చెల్లించాల్సిన బెనిఫిట్స్ చాలానే ఉంటాయి. వారి బేసిక్ పేకు అనుగుణంగా ఊఖీం, సీసీఏ, డీఏలను కలుపుకుని మొత్తం వేతనానికి 10 రెట్లు లీవ్ శాలరీ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లీవ్ శాలరీల మొత్తం ఒక్కో ఉద్యోగికి సగటున 8 లక్షల వరకు ఉంటుందట. అలాగే గ్రాట్యుటీ కింద 12 లక్షలు, కమ్యుటేషన్ రూపంలో మరో 20 లక్షల రూపాయలు చెల్లించాలి. వేతనం నుంచి నెలనెలా దాచుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్, గ్రూప్ ఇన్సురెన్స్, సరెండర్ లీవ్‌లు అన్ని కలుపుకుని ఒక్కో ఉద్యోగికి సగటున 30 నుంచి 50 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ డిసెంబర్ చివరి నాటికి 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ కానున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. 2025 డిసెంబర్ నాటికి దాదాపు 10 వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో 2026, 2027లోనూ దాదాపు 10 వేల మంది చొప్పున ఉద్యోగులు రిటైర్ అవ్వనున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. 2028లో మరో 8 వేల మంది పదవీ విరమణ చేస్తారు. ఇలా రిటైర్డ్ అవుతున్న ఉద్యోగులకు చెల్లించడానికి ప్రభుత్వానికి అదనంగా ప్రతి సంవత్సరం దాదాపు 5 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంటున్నారు అధికారులు. అంటే నెలకు తక్కువలో తక్కువ 400 కోట్లు వీరికే కేటాయించాలన్నమాట. ఈ సంవత్సరం ఇప్పటికే రిటైరైన ఉద్యోగులతో పాటు, ఈ డిసెంబర్‌లో రిటైర్ అవుతున్న ఉద్యోగులకు దాదాపు 3 వేల 200 కోట్ల వరకు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. అసలే ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రభుత్వం రిటైర్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించే పరిస్థితుల్లో లేదని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగుల ఏజ్ లిమిట్‌ను పెంచడమే ఇప్పుటి పరిస్థితికి కారణమన్న వాదన వినిపిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 58 నుంచి 61 ఏళ్లకు పెంచారు కేసీఆర్. 2021లో తీసుకున్న ఈ నిర్ణయంతో 2024 మార్చి 31 వరకు తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్లు దాదాపు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాళ్లకు ఎలాంటి చెల్లింపులు చేయాల్సిన అవసరం రాలేదు. కేసీఆర్ హయాంలో మూడేళ్ల పాటు రిటైర్మెంట్లు లేకపోవడం..రేవంత్ అధికారంలోకి వచ్చిన 3 నెలల నుంచే పదవీ విరమణలు మొదలవడంతో ఒక్కసారిగా భారం మీద పడుతోందట. రిటైరైన ఉద్యోగులకు బెనిఫిట్స్ పే చేయడం కాంగ్రెస్ సర్కార్‌కు కష్టంగా మారిందట. ఇక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2022 జులైకి సంబంధించిన డీఏ ప్రకటించింది. ఇంకా మరో నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయ్. ఇక కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులు సాధారణ జీవిత బీమా కింద జమ చేసుకున్న ఫండ్స్‌ను వాడుకుంది. ఇప్పుడు రిటైరయ్యే ఉద్యోగులకు వారి జీఎల్ఏ పాటు జీపీఎఫ్ ఇంట్రెస్ట్ కూడా చెల్లించాల్సి వస్తోంది. ఇవన్నీ రేవంత్ ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారాయని తెలుస్తోంది. వచ్చే ఐదేళ్లలో ఏకంగా 44 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు. వీళ్లందరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద సగటున 30 లక్షల నుంచి కోటి రూపాయల వరకు చెల్లించాలి. అంటే వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రభుత్వంపై దాదాపు 20 వేల కోట్ల రూపాయల భారం పడొచ్చని అంచనా వేస్తోంది ఆర్థిక శాఖ. అందుకే ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. పక్క రాష్ట్రం ఏపీలో ఉద్యోగుల రిటైర్మెంట్ ఏజ్ 62 ఏళ్లుంటే..తెలంగాణలో 61 ఏళ్లుగా ఉంది. అలా ఏడాది పెంచితే ఎలా ఉంటుందని లెక్కలు వేసుకుంటుందట ప్రభుత్వం.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

కమాన్ పూర్: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక కళామండలి కళాకారులు పాటల రూపంలో ప్రజలకు వివరించారు. శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి పెద్దపల్లి జిల్లా కళాకారులచే ప్రగతి ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా కళాయాత్ర కమాన్ పూర్ మండలంలోని గుండారం, గొల్లపల్లి, నాగారం, గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు మరియు ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల పైన విజయోత్సవ వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు చాలా ఉత్సాహంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు పాటల మాటల రూపంలో కళా ప్రదర్శనల ద్వారా ప్రచార వాహనములో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమాలు ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు రోజుకు మూడు గ్రామాల చొప్పున సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతున్నది. ఈ యొక్క కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు రచయిత గాయకులు దయా నర్సింగ్ టీం లీడర్ ఈదునూరి పద్మ జనగామ రాజనర్సు కోంద్ర వెంకన్న గౌడ్ సాన గుండా రవీందర్ జిన్నారమ దీకొండ శ్రావణ్ మంథని స్పందన జెన్నీ శ్వేత ఉప్పు స్పందన కళాకారుల బృందం పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.



# పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలి

**– భూపాలపల్లి జిల్లా విద్యాధికారి రాజేందర్**

మల్హర్ రావు: మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్, మోడల్ స్కూల్,కేజీబీవీ పాఠశాలల్లో పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా డిఈఓ రాజేందర్ ఆదేశించారు. శనివారం దుబ్బపేటలోని కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకోన్నారు.పదవ తరగతి ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయా లేదా పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు

అనే విషయాలను స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరి పాఠశాల ఉ



పాధ్యాయినీలతో మాట్లాడారు పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరితో మాట్లాడారు ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, సిఆర్పి సమ్మయ్య,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**– పెద్దపల్లి డిపిఓ వీరబుచ్చయ్య**

ధర్మారం: మండలంలోని నంది మేడారం బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి, పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. మండలం లోని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారముల డేటా ఎంట్రీ కేంద్రాలను శుక్రవారం రోజు సందర్శించి ఎంట్రీలో తగు సూచనలు పాటించాలని సూచించారు. అనంతరం మండలంలోని నంది మేడారం సంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయం ఆకస్మికంగా సందర్శించి డైనింగ్ హాల్, వంట సామాగ్రి నిల్వలను తనిఖీ చేసి, విద్యార్థులతో బోజనాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయినాల ప్రవీణ్ కుమార్, మండల తహసిల్దార్ మహ్మద్ అరీఫుద్దిన్, మండల పంచాయతీ అధికారి కె . రమేష్ ,మండ పరిషత్



కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శ్రీనివాస్ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ వై లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ బయాటిక్స్ అతిగా వాడొద్దు..

**– హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి**

జమ్మికుంట: జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాపక్కపల్లి గ్రామములో డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో యాంటీ మైక్రో బయల్ రెసిస్టెన్స్ (ఏ యం ఆర్ )వీక్ క్యాంపెయిన్ పై గ్రామస్తులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి, అంగన్వాడీ టీచర్స్ కి, పాఠశాల ఉపాధ్యాయు లు, ఆరోగ్య మహిళా కార్యకర్త లు , ఆశా కార్యకర్తలు గ్రామములోని యువజనులు, ఉపాధి హామీ సిబ్బంది లకు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి శుక్రవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనవసర యాంటీ బయో టిక్స్ వాడోద్దని, యాంటీ బయోటిక్స్ అతిగా వినియోగించడంవల్ల కలిగే అనర్తాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. వైద్యనిపుణులను సంప్రదించే మందులను వాడాలన్నారు. ప్రతి యేటా నవంబర్ 18 నుంచి 24 వరకు ఈ ఎ యం ఆర్ క్యాంపెయిన్ లో యాంటీ బయోటిక్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా మొదలగు వ్యాధులు



వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా గ్రామస్తులకు వివరించారు. చలి తీవ్రతలు ఎక్కువ కావడం వల్ల దగ్గు, జలుబు, జ్వరం వంటి వి వస్తే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించు కోవాలని సూచించారు. టి బి వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో గ్రామ పంచాయతీ కార్యదర్శి పో రెడ్డి నరేందర్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, ఏఎన్ఎం రమ తదితరులు పాల్గొన్నారు.

# డిడబ్ల్యూఎస్ఎం లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి

**– డిడబ్ల్యూఎస్ఎం సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**– వరల్డ్ టాయిలెట్ డే పోస్టర్ ఆవిష్కరణ**

సిరిసిల్ల: డిడబ్ల్యూఎస్ఎం లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో డి.డబ్ల్యూ.ఎస్.ఎం (జిల్లా వాటర్ సానిటేషన్ మిషన్) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా విభాగాలను పర్యవేక్షించేందుకు డి.డబ్ల్యూ.ఎస్.ఎం (జిల్లా వాటర్ సానిటేషన్ మిషన్) ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, జల్ జీవన్ మిషన్ కార్యక్రమాలను డి.డబ్ల్యూ.ఎస్.ఎం పర్యవేక్షిస్తుందని అన్నారు.మన జిల్లాను ఓడిఎఫ్ గా ప్రకటించామని, దీనిని నిలబెట్టే విధంగా చర్యలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా జరిగే నూతన ఇండ్ల నిర్మాణాలకు టాయిలెట్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. మన గ్రామాలను ఓడిఎఫ్ం గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా జరగాలని, ప్రతి గ్రామంలో నిర్మించిన కాంపోస్ట్ షెడ్, సామూహిక ఇంకుడు గుంతల పూర్తి స్థాయిలో



వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ లో భాగంగా నిర్మించిన వసతుల వినియోగం పర్యవేక్షించాలని అన్నారు.ప్రతి మండల స్థాయిలో పారిశుద్ధ్య పై సమావేశం నిర్వహించాలని, బాగా పని చేసేవారిని సన్మానించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా కోసం నరేగా, డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ మొదలగు నిధులు వినియోగించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరల్డ్ టాయిలెట్ డే పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి,సి.ఈ.ఓ. జెడ్పీ వినోద్, డి. ఏ. ఓ.అఫ్జలి బేగం, డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్, ఈ.ఈ. ఇరిగేషన్ అమరేందర్ రెడ్డి ఈ.ఈ.మిషన్ భగీరథ జానకి, డి.తో.డబ్ల్యూ. ఓ. జనార్దన్, మేనేజర్, ఎస్.బి.ఎ. సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బండరాళ్లే ధాన్యం కల్లాలు..

**– ధాన్యం ఆరబోసేందుకు రైతుల తిప్పలు**



మల్హర్ రావు: ధాన్యం ఆరబోసేందుకు స్థలం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దని అధికారులు స్పష్టం చేస్తుండడంతో స్థలం లేక అవస్థలపడుతున్నారు. మండలంలో రైతులు పక్కనే ఉన్న గుట్ట ప్రాంతంలో పెద్దపెద్ద బండరాళ్ల(పరుపు బండ) పై ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. గుట్ట ప్రాంతంలో రాత్రి వేళ ధాన్యాన్ని కాపాల ఉండే రైతులు వన్యప్రా ణాలు సంచరిస్తున్నాయని భయపడుతున్నారు. కల్లాలకు సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# హ్యాట్రిక్ సెంచరీలతో తిలక్ వర్మ నయా రికార్డ్!

**రాజ్‌కోట్‌లో మేఘాలయతో హైదరాబాద్ టీ20 మ్యాచ్**

**కేవలం 67 బంతుల్లోనే 151 పరుగులు చేసిన తిలక్ వర్మ**

**టీ20లలో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు బాదిన తొలి భారత ప్లేయర్‌గా రికార్డ్**

**సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టుకు సారథ్యం వహిస్తున్న యువ ఆటగాడు**




టీమిండియా ప్లేయర్ తిలక్ వర్మ టీ20 క్రికెట్‌లో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు బాదాడు. దీంతో టీ20ల్లో హ్యాట్రిక్ శతకాలు నమోదు చేసిన తొలి భారత ఆటగాడిగా తిలక్ వర్మ రికార్డుకెక్కాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా ఈరోజు రాజ్‌కోట్‌లో మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో ఈ యువ ఆటగాడు స్వైరవిహారం చేశాడు.

హైదరాబాద్ కెప్టెన్‌గా ఉన్న తిలక్ ఓపెనర్‌గా బరిలోకి దిగి, కేవలం 67 బంతుల్లోనే 151 పరుగులు చేశాడు. ఇందులో 14 బౌండరీలు, 10 సిక్సర్లు ఉన్నాయి. 225.6 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. తిలక్ కేవలం 18 బంతుల్లోనే ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 50 పరుగులు చేశాడు. దీంతో తిలక్ విధ్వంసం ఎలా కొనసాగిందో అర్థం చేసుకోవచ్చు. కాగా, 22 ఏళ్ల తిలక్ దక్షిణాఫ్రికా టూర్‌లో టీమిండియా ఆడిన మూడు, నాలుగు మ్యాచుల్లో వరుసగా సెంచరీలు బాదిన విషయం తెలిసిందే. సెంచూరియన్‌లో 107 నాటౌట్, జోహన్నెస్‌బర్గ్‌లో కూడా అజేయంగా 120 పరుగులు చేశాడు. ఇప్పుడు అదే ఫామ్‌ను దేశవాళీ టీ20ల్లో కొనసాగిస్తూ హ్యాట్రిక్ శతకం నమోదు చేశాడు. అలాగే అతను టీ20లలో 150 ప్లస్ స్కోరు చేసిన మొదటి భారతీయ పురుష క్రికెటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం మహారాష్ట్ర తరపున ఆడుతున్న కిరణ్ నవ్‌గిరే 2022లో జరిగిన సీనియర్ మహిళల టీ20 ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్‌పై నాగాలాండ్ తరఫున ఆడుతూ అజేయంగా 162 పరుగులు చేశారు.

# పెర్త్ టెస్టులో ముగిసిన రెండో రోజు ఆట... మ్యాచ్ దాదాపు మనదే!

**బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టు**

**రెండోరోజు ఆట చివరికి టీమిండియా 172–0**

**ఓవరాల్ ఆధిక్యం 218 పరుగులు**

**తిరుగులేని ఆరంభాన్నిచ్చిన జైస్వాల్, కేఎల్ రాహుల్**




పెర్త్ టెస్టులో టీమిండియా విజయానికి బాటలు పరుచుకుంటోంది. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుతున్న తొలి టెస్టులో టీమిండియా మ్యాచ్ ను శాసించే స్థితిలో నిలిచింది. ఇవాళ ఆటకు రెండో రోజు కాగా... ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్ లో వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. తద్వారా భారత జట్టు ఓవరాల్ ఆధిక్యం 218 పరుగులకు పెరిగింది. ఇవాళ్టి ఆటలో ఆసీస్ తన తొలి ఇన్నింగ్స్ లో 104 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ బుమ్రా 5, కొత్త బౌలర్ హర్షిత్ రాణా 3, మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీశారు. అనంతరం, రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు... ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ తిరుగులేని ఆరంభాన్నిచ్చారు. ఈ జోడీని విడదీసేందుకు ఆస్ట్రేలియా బౌలర్లు విఫలయత్నాలు చేశారు. రెగ్యులర్ బౌలర్లకు తోడు లబుషేన్, హెడ్ వంటి పార్ట్ టైమ్ బౌలర్లు బౌలింగ్ చేసినా వికెట్ పడలేదు. స్టార్క్, కమిన్స్, హేజిల్ వుడ్ వంటి స్టార్ పేసర్లు టీమిండియా ఓపెనర్ల ముందు తేలిపోయారు. నేడు ఆట ముగిసే సమయానికి జైస్వాల్ 90, కేఎల్ రాహుల్ 62 పరుగులతో క్రీజులో ఉన్నారు. జైస్వాల్ స్కోరులో 7 ఫోర్లు, 2 సిక్సులు... రాహుల్ స్కోరులో 4 ఫోర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 150 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.

# పెర్త్ టెస్టు... స్టడీగా ఆడుతున్న భారత ఓపెనర్లు... 200 దాటిన టీమిండియా ఆధిక్యం

**– పెర్త్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు**

**రెండో ఇన్నింగ్స్‌లో అర్ధ శతకాలతో చెలరేగిన భారత ఓపెనర్లు**

**అజేయంగా సెంచరీ భాగస్వామ్యం**

**ప్రస్తుతం 212 పరుగుల లీడ్‌లో టీమిండియా**




బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత జట్టు పట్టు బిగించింది. ఆతిథ్య జట్టును తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 104 పరుగులకే కుప్పకూల్చిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో కుదురుగా ఆడుతోంది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (88), కేఎల్ రాహుల్ (59) అర్ధ శతకాలు నమోదు చేశారు. అలాగే తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యం అందించారు. మొదటి ఇన్నింగ్స్‌లో 46 పరుగుల ఆధిక్యాన్ని కలుపుకొని టీమిండియా ప్రస్తుతం 53 ఓవర్లు ముగిసేసరికి 212 పరుగుల లీడ్‌లో ఉంది. అంతకుముందు భారత జట్టు తన తొలి ఇన్నింగ్స్ లో 150 రన్స్‌కి ఆలౌట్ అయిన విషయం తెలిసిందే. ఇవాళ కేవలం రెండో రోజు ఆట కావడంతో ఈ మ్యాచ్‌లో ఫలితం రావడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్‌లో భారత్ వికెట్ నష్టపోకుండా 166 పరుగులు (53 ఓవర్లు) చేసింది.

# పెర్త్ టెస్టులో పాంచ్ పటాకా... కపిల్ దేవ్? సరసన కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా!

'సేనా' దేశాలపై అత్యధిక సార్లు 5 వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు

ఈ ఘనతతో కపిల్ దేవ్ సరసన బుమ్రా

'సేనా' దేశాలపై కపిల్, బుమ్రా ఏడు సార్లు 5 వికెట్లు సాధించిన వైనం

ఐదో భారత సారథిగా జస్ప్రీత్ బుమ్రా మరో రికార్డు

బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత జట్టు కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లు తీసి అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. 30 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టిన స్టార్ పేసర్... 'సేనా' (సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలపై అత్యధిక సార్లు ఐదు వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా కపిల్ దేవ్ సరసన బుమ్రా నిలిచాడు. ఈ దేశాలపై ఇరువురు ఏకంగా ఏడు సార్లు ఐదు వికెట్ల ఫీట్‌ను నమోదు చేశారు. బీఎస్ చంద్రశేఖర్ (6), జహీర్ ఖాన్ (6), బిషన్ సింగ్ బేడీ (5), అనిల్ కుంబ్లే (5) 'సేనా' (%ాజుచీూ%) దేశాలపై 5 వికెట్లు తీశారు. వీరిని అధిగమించి బుమ్రా కపిల్ సరసన చేరాడు. కానీ, మ్యాచుల పరంగా చూస్తే బుమ్రానే అత్యంత వేగంగా ఈ ఘనత సాధించాడు. అతడు కేవలం 51 మ్యాచుల్లో ఈ ఫీట్ సాధిస్తే... కపిల్ దేవ్ 62 మ్యాచుల్లో ఈ ఘనత సాధించాడు. నాటింగ్ హామ్, కేప్‌టౌన్ వేదికల్లో రెండు సార్లు, జొహెన్నెస్ బర్గ్, మెల్ బోర్న్, పెర్త్‌లో ఒక్కోసారి బుమ్రా ఐదు వికెట్ల మార్క్‌ను అందుకున్నాడు. ఇక టెస్టు కెరీర్‌లో ఈ స్టార్ పేసర్ ఓవరాల్ గా ఓ ఇన్నింగ్స్ లో ఐదు వికెట్లు తీయడం ఇది 11వ సారి. అలాగే ఆసీస్ గడ్డపై టెస్టుల్లో టీమిండియా తరఫున అత్యధిక వికెట్లు తీసిన నాలుగో బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. 8 మ్యాచుల్లోనే 37 వికెట్లు తీశాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్ 51 వికెట్లతో అగ్రస్థానంలో ఉంటే... అనిల్ కుంబ్లే (49), రవిచంద్రన్ అశ్విన్ (39) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.




Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**